SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 30—12—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 266 6 పుటలు 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 16—50
నెల చందా 4—50
మేనేజరు, ఆంధ్రపత్రిక.

విజయవాడ పౌరులకు విజ్ఞప్తి
[illegible] పార్టీలకు [illegible]
పాత బియ్యం వడ్లు, మట్టిగడ్డలు, నూకలు,
రాళ్ళు లేకుండా పరిశుభ్రముగా బాగా
వేయబడినవి అభించగలవు.
[illegible] సోర్సుకావలెనని సోర్సుశుద్ధిచేయగలము.
శ్రీ విజయ రైస్ కంపెనీ.
గవర్నరుపేట ... విజయవాడ-2.

కొత్తకాంగ్రెస్ మంత్రివర్గాలుగల రాష్ట్రాల్లో ఎన్నికల ఉద్దేశంలేదు

ప్రధాని స్పష్టీకరణ: బెంగాల్ ఎన్నికలపై శ్రీమతి గాంధీ సమీక్ష

న్యూఢిల్లీ, డిసెంబర్ 29: కొత్త కాంగ్రెస్‌కు చెందిన ప్రభుత్వాలు గల రాష్ట్రాలలో, పార్లమెంటరీ మధ్యంతర ఎన్నికలతోబాటు అసెంబ్లీ ఎన్నికలు జరిగే ప్రతిపాదన ఏదీలేదని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు స్పష్టంచేశారు.

పార్లమెంటరీ ఎన్నికలతోబాటు పశ్చిమ బెంగాలులో శాసనసభకు ఎన్నికలు జరిగేది లేదీ అమె స్పష్టంగా చెప్పలేదు.

మధ్యంతర ఎన్నికలకు జాతీయస్థాయిలో ఏ ఇతర పార్టీలోను ఒప్పందం కుదుర్చుకొనే ప్రతిపాదన ఏదీ తనకు తెలిసినంతవరకు లేదని ప్రధాని చెప్పారు.

రాజీనామా చేసేది లేదు

శ్రీమతి గాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 29 : అఖిల పక్ష ప్రభుత్వం ఏర్పాటుకుగాను తమ ప్రభుత్వం రాజీనామా చేయబోదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

ప్రభుత్వం వ్యవహరించే తీరుకు సంబంధించిన రాజ్యాంగ హక్కులు విస్పష్టంగా నిర్వచించబడి ఉన్నాయని ప్రధాని అన్నారు.

ఎన్నికల సందర్భంగా ఏ దేశంలోను ప్రభుత్వాలు రాజీనామా చేయలేదని శ్రీమతిగాంధి చెప్పారు.

లోక్‌సభ రద్దు అవంతరం తమ ప్రభుత్వం మామూలు ప్రభుత్వమేకాని అపద్ధర్మ ప్రభుత్వం కాదని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

అయితే ఎన్నికలు జరగబోతున్న సమయంలో సాధారణంగా ఏ ప్రభుత్వము ప్రధాన నిర్ణయాలను చేయదని ఆమె చెప్పారు.

కాంగ్రెస్‌లో చీలిక తర్వాత తన ప్రభుత్వం విధానాలు స్పష్టంగా వున్నా ప్రతిపక్షాలు, పత్రికలుకూడా మధ్యంతర ఎన్నికలను కోరిన సంగతిని ప్రధాని ఈ సందర్భంలో విలేకరులకు గుర్తుచేశారు.

ఎన్నికల తర్వాత కూడా ప్రధాని పదవి

శ్రీమతి గాంధి ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 : మధ్యంతర ఎన్నికల తర్వాత తాను తిరిగి ప్రధాని కాగలమని తాను తప్పక ఆశిస్తున్నానని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

మధ్యంతర ఎన్నికల తరువాత మీరు భారత ప్రధానమంత్రి కాగలరని విశ్వసిస్తున్నారా అని ఒక విదేశీ విలేకరి ప్రశ్నించాడు.

శ్రీమతి గాంధి : "ఈ ప్రపంచంలో ఏ విషయం ముందుగా చెప్పడం సాధ్యంకాదు. కాని నేను తిరిగి ప్రధానిని కాగలనని తప్పక ఆశిస్తున్నాను.

పాక్‌తో మామూలు సంబంధాలు

భారత ఆకాంక్ష: ప్రధాని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, డిశంబరు 29: పాకిస్తాన్‌తో సంబంధాలు మామూలు దశకు తీసుకురావాలన్న భారత వాంఛను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పునరుద్ఘాటిస్తూ, భారత్ పాకిస్తాన్ సంబంధాలు ఎన్నికలపై ఆధారపడిలేవని, అన్నారు.

చైనాతోగల సరిహద్దు వివాదం తాము త్రిందటిసారి (జనవరిలో) పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడినప్పుడు ఏ దశలో ఉన్నదో ఇప్పుడుకూడా అదే దశలో ఉన్నదని, ఆమె నేడిక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఒక విలేఖరి ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

దక్షిణాఫ్రికాకు బ్రిటన్ ఆయుధాలు విక్రయించడం వల్ల కామన్వెల్త్ భవిష్యత్తుకు ప్రమాదం వాటిల్లగలదని ఆమె అన్నారు.

జనవరి 14న ప్రారంభం కానున్న కామన్వెల్త్ నాయకుల సమావేశంలో పాల్గొనడానికి సింగపూర్ వెడతారా అని అడగ్గా, వెళ్లేది లేనిదీ తాను చెప్పజాలమని,అది అప్పటి పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని, ఆమె అన్నారు.

అస్తిహక్కు తొలగించే సమస్యలేదు

శ్రీమతి గాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 29 : కొత్త కాంగ్రెసు పార్టీ గనుక ఎన్నికలలో విజయాన్ని సాధించినట్లయితే తన ప్రభుత్వం పౌరుల ప్రాథమిక హక్కులను తొలగించ గలదని పత్రికల్లో వస్తున్న ఆరోపణలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు త్రోసిపుచ్చారు.

ప్రజల విస్తృత ప్రయోజనాల రీత్యా ఇది ఆవశ్యకమైతే ప్రభుత్వం రాజ్యాంగాన్ని తప్పక మార్పు చేయగలదని కాని తమ ప్రభుత్వం పౌరుల ప్రాథమిక హక్కులను తొలగించబోదని ఆమె స్పష్టం చేశారు.

శ్రీమతి గాంధి నేడిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆస్తి హక్కుకు తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ఆస్తిపై కొంత పరిమితి విధించాలని తాము విశ్వసిస్తున్నామని, గ్రామాలలోని లేదాపట్టణ ప్రాంతాలలోని ఆస్తులపై పరిమితి విధించడం తమ అభిమతమని వివరించారు.

ఎన్నికల అవంతరం ఏర్పడే కొత్త పార్లమెంటు రాజ్యాంగ పరిషత్తుగా పని చేయాలని కొన్ని వర్గాలు చేసిన సూచనను ఆమె నిరాకరించారు.

రాజభరణాల సమస్యను ప్రస్తావించి, భరణాలు చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా మాజీ సంస్థానాధిపతులకు ప్రభుత్వం, భరణాలు చెల్లించగలదని శ్రీమతి ఇందిరాగాంధి తెలియ జేశారు.

—:o:—

ధాన్యం కొనుగోలులో ఆహారసంస్థ వైఖరి

హైదరాబాద్, డిశంబరు 29 : రైతులు నరసారి అమ్మజూపే ధాన్యానికి క్వింటాలుకు 75 పైసల మామూలు ఖర్చు, మైలుకు రెండు పైసల రవాణా చార్జి యివ్వడాన్ని ఆహారసంస్థవారు నిలువుదల చేశారని శాసన మండలి సభ్యులు శ్రీ కె. లోకయ్య సివిల్ సప్లయిల మంత్రికి విన్నవించారు.

ఈ సమస్యను ఎఫ్.ఐ.సి. ప్రాంతీయ మేనేజరుతో చర్చిస్తామని మంత్రి వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

సోవియట్ విదేశ వ్యాపారమంత్రి శ్రీ ఎన్. ఎస్. పటోలిచెవ్ డిశంబరు 29 న ప్రధాని శ్రీమతి గాంధీని దర్శించారు.

శ్రీ పి. వి. జి. రాజు

విజయనగరం లోక్‌సభ సీటుకు పోటీ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిశంబరు 29: విజయనగరం రాజా శ్రీ పి. వి. జి. రాజు (ఎం. ఎల్. ఎ.) మధ్యంతర ఎన్నికలలో విజయనగరం లోక్ సభ సీటుకు కొత్త కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేయాలని నిర్ణయించుకున్నారు.

గతంలో జరిగిన రెండవ సాధారణ ఎన్నికలలో శ్రీ పి. వి. జి. రాజా ఈ నియోజక వర్గం నుంచి లోక్ సభకు ఎన్నికై వున్నారు. ఆ తర్వాత ఆయన పినతండ్రి సర్ విజ్జీ (ప్రసిద్ధ క్రికెట్ క్రీడాకారుడు) రెండు రర్షాలు ఈ నియోజక వర్గం నుంచి లోక్ సభకు ఎన్నికై వున్నారు. విశాఖ—విజయనగరం నియోజక వర్గం విజయనగర్ రాజా కుటుంబం పలుకుబడికి నిలయంగా వుంది.

విజయనగరం సీటుకు తనకు టికెట్టు ఇవ్వమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి కొత్త కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగజ్జీవనరాం తాను లేఖ వ్రాసినట్టు శ్రీ రాజా "ఆంధ్ర పత్రిక విలేఖరికి చెప్పారు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ ఫ్రంట్ పోటీ

జమ్మూ, డిశంబరు 29 : జమ్మూ కాశ్మీరులో లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలలో ప్లెబిసైట్ ఫ్రంట్ తప్పకుండా పోటీ చేయగలదని దాని కార్యదర్శి శ్రీ గులామహమ్మద్ షా నేడు ప్రకటించారు.

లోక్‌సభలో జమ్మూ—కాశ్మీరుకు ఆరు సీట్లు ఉన్నాయి.

శ్రీ షా శ్రీనగర్ నుంచి సేక్ అబ్దుల్లా కలిసి నేడిచ్చటికి వచ్చి, విలేఖరులతో మాట్లాడుతూ తమ పార్టీ ఏ ఎన్నికలకు అయినా సరే, ఎప్పుడయినాసరే పోటీ చేయాలన్న నిర్ణయానికి వచ్చిందన్నారు. జనవరి 16న తమ అభ్యర్థుల పేర్లు ప్రకటించగలమన్నారు.

లోక్‌సభ రద్దుమీద మీ అభిప్రాయం ఏమిటని సేక్ అబ్దుల్లాను విలేఖరులు ప్రశ్నించగా, ఆ వ్యాఖ్యానాన్ని ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకులు చేయాలని, ఎన్నికలలో పాల్గొనేది వారు కనక అందుకు అర్హత వారికే కలదన్నారు.

సేక్ అబ్దుల్లా రేపు ఇక్కడినుండిబయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు.

—:o:—

హైదరాబాద్‌కు కొత్త డి. ఐ. జి.

హైదరాబాద్, డిశంబర్ 29 : శ్రీ ఆర్. కె. వాసిస్వామి, అనంతపురంలోని పోలీసు ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్‌ను తాత్కాలిక ప్రమోషన్ మీద డి.ఐ.జి.గా హైదరాబాదు రేంజిలో నియమించారు. ఆ పదవిలో ఉన్న శ్రీ కె. ఎస్. శ్రీనివాసన్‌ను నెల్లూరు సెంట్రల్ రేంజి డి.ఐ.జి. గా నియమించారు.

కేంద్రంలో సర్వపక్ష అపద్ధర్మ ప్రభుత్వం

రాష్ట్రపతికి ప్రతిపక్షాల అభ్యర్థన

న్యూఢిల్లీ, డిశంబరు 29 : ఇందిరాగాంధి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, దాని స్థానే "సర్వపక్ష అపద్ధర్మ మంత్రివర్గాన్ని!! నెలకొల్పాలని రాష్ట్రపతిని కోరుతూ, రద్దు అయిన లోక్‌సభలోని ప్రతిపక్షాల ప్రతినిధుల సమావేశం నేడు తీర్మానించింది.

ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రివర్గం, "ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏనరులను తమ పాక్షిక లక్ష్యాల సాధనకు ఎన్నికలలో వినియోగించడానికి ఏ విధంగాను వెనుదీయని!! లక్షణాలు కలిగివున్నందున తాము సూచించిన నిర్వ అవసరం కాగలదని వారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు డాక్టర్ రాంసుభాగ్‌సింగ్, పార్లమెంట్ భవనంలోని తన గదిలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో ఇతరులతోపాటు శ్రీ క్యరిచంద్‌గోయల్ (జన సంఘం) శ్రీ యశ్‌పాల్‌సింగ్ (విశాల హర్యానా పార్టీ) డాక్టర్ కర్ణిసింగ్ (ఇం.), జార్కండ్ పార్టీ ప్రతినిధి, వ్యవస్థా కాంగ్రెసు ప్రతినిధులు పెక్కుమంది పాల్గొన్నారు.

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి (బి.కె.డి.) పూనాలో ఉన్న ఎన్.ఎస్.పి. నాయకులు, పాట్నామంచి శోషిత్‌దళ్ వారు ఈ సమావేశంలో జరుగగల నిర్ణయాలను తాము కూడా బలపరచగలమని వర్తమానం పంపినట్లు సమావేశకర్త డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ తెలియజేశారు.

మధ్యంతర ఎన్నికల కాలంలో తమ మధ్య సమాలోచనలు, సంబంధాలు పెంపుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీల ప్రతినిధులు నిర్ణయించినట్లున్నారని వీరు జేసిన తీర్మానం ద్వారా తెలియజేస్తున్నది.

దురుద్దేశ్యంతో లోక్‌సభను రద్దు చేయడం వల్ల అధికారంలో ఉన్న కొత్త కాంగ్రెసును పూర్తిగా వోడించడానికి మహత్తరమైన అవకాశం ప్రతిపక్షాలకు లభించిందని కూడా ఈ తీర్మానంలో వివరించారు.

ఇందిరాగాంధి ప్రభుత్వం 'ప్రజాస్వామిక మత ప్రసక్తి లేని, సోషలిస్టు కార్యక్రమాలను మత ప్రసక్తి లేని, సోషలిస్టు కార్యక్రమాలను అనుసరించడం లేదు!! అనికూడా ఈ తీర్మానం ద్వారా ఆరోపణ జరిగింది.

హైదరాబాద్ పాలిటెక్నిక్స్

కొత్త సాంకేతిక కోర్సులు

హైదరాబాదు, డిసెంబరు 29 : హైదరాబాద్‌లోనిపాలిటెక్నిక్‌లలో భారత్—సోవియట్ ఒప్పందం క్రింద, ఎలక్ట్రానిక్స్, రేడియో ఇంజినీరింగ్‌లకు సంబంధించిన కొత్త కోర్సులు ప్రవేశ పెట్టడానికి సాంకేతిక విద్యాశాఖకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

సాంకేతిక విద్య డైరెక్టర్ డాక్టర్ టి.ఆర్. దాస్ నేడిక్కడ ఈ విషయం వెల్లడించారు.

విద్యుత్కేంద్రాల వ్యవస్థ, విద్యుత్ యంత్రాల నిర్మాణం, రేడియో విడిభాగాల ఉత్పత్తి, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, రేడియో మేజర్స్, రేడియో—పరికరాల ఉత్పత్తి ఈ కోర్సుల్లో బోధించబడతాయి.

ఈ కోర్సుల అధ్యయన వ్యవధి మూడున్నర సంవత్సరాలు. ప్రతి కోర్సులోను 24 మందిని తీసుకుంటారు. వారు 10వ తరగతిలో గాని, అంతకన్నా హెచ్చు పరీక్షలోగాని ఉత్తీర్ణులై ఉండాలి.

అధ్యయన వ్యవధిలో సగభాగం వీరి పరిశ్రమల్లో శిక్షణ పొందవలసి ఉంటుంది.

కొన్ని బోధనాంశాలతో పాలిటెక్నిక్‌ల సిబ్బందికి శిక్షణ యివ్వడానికి యుద్ధరు రష్యన్ నిపుణులు ఒకటి రెండు రోజుల్లో హైదరాబాదు వస్తారు. జనవరి 2 నుండి మూడు మాసాల పాటు వారికి శిక్షణ యివ్వబడుతుంది.

కోర్సులు ప్రారంభం కావడానికి ముందు మరో ముగ్గురు నిపుణులు హైదరాబాద్ వస్తారు. వారిక్కడ ఒక ఏడాది పాటు ఉంటారు.

ఆరుగురు అధ్యాపకులను ఒక ఏడాదిశిక్షణ పొందే నిమిత్తం రష్యా పంపడం జరుగుతుంది.

ఈ మొత్తం పథకానికి 13 లక్షల రూపాయలు ఖర్చవుతాయి. ఇందులో ఆరు లక్షల రూపాయలువరకరాలు,బోధనాసాధనాలు, మెషీనరీలవి కొనుగోలు చేయడానికి వినియోగించబడతాయి. ఖర్చును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిసమానంగా భరిస్తాయి.

చెన్నారెడ్డికి ప్రధాని ఆహ్వానం

మధ్యంతర ఎన్నికలలో ప్రజాసమితి వైఖరిపై ఢిల్లీలో సమాలోచనలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 29 : తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పిలుపుపై నేడు విమానంలో ఢిల్లీ వెడుతున్నారు.

ఢిల్లీ వెడుతున్నామని తప్ప అంతకుమించి తామేమీ చెప్పలేమని డా: చెన్నారెడ్డి ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు.

తెలంగాణా సమస్య పరిష్కార మార్గము వచ్చే ఎన్నికలలో డా: చెన్నారెడ్డివర్గం వైఖరి గురించి ప్రధానమంత్రితో డా: చెన్నారెడ్డి చర్చించగలరని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అక్కడే ఉన్నారు.ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ చొక్కారావు, శాసన మండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి మొన్న ఢిల్లీ వెళ్లారు.

ప్రత్యేక రాష్ట్రం కోరేవారెవరయినా తమతో సహకరించ వచ్చునని కొత్తకాంగ్రెస్ తాము పెట్టే అభ్యర్థులకు పోటీపెట్టకపోవలం మంచిదని ప్రజాసమితి అధ్యక్షుడు డా: చెన్నారెడ్డి నేడు ఢిల్లీ వెళ్లేముందు పత్రికా విలేకరులకు చెప్పారు.

లోక్‌సభతోపాటు శాసన సభకు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని డా: చెన్నారెడ్డి ప్రకటించారు. శాసన సభకు ఎన్నికలు జరుగాలా లేదా అన్నది ముఖ్యమంత్రుల అభిప్రాయాలపైన ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

ఒక వంక రాజీ మాట్లాడుతూ మరొక వంక పోరాటానికి కూడా సిద్ధం కావడమే తమ మతమని తెలంగాణా ఐక్య సంఘటన అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు అన్నారు.

తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 29 : తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం జనవరి పదినాటి ఉదయం 9—80 గంటలకు సమావేశమవుతుంది. మధ్యంతర ఎన్నికల విషయం పరిశీలిస్తారు. సాయంత్రం 3—30 గంటలకు ప్రజాసమితి కవ్వలివారు సమావేశమవుతారు. పార్లమెంటు రద్దు, మార్చి ఎన్నికల విషయం పరిశీలిస్తారు.

శాసనసభల రద్దు: మైసూరు, మహారాష్ట్ర మంత్రివర్గాల చర్చ

బెంగుళూరు, డిశంబరు 29: మైసూరు శాసన సభను రద్దుచేసి, లోక్‌సభతోబాటు శాసన సభకు కూడా ఎన్నికలు నిర్వహించడం గురించి నేడు మైసూరు మంత్రివర్గం అత్యవసరంగా సమావేశమై చర్చించింది. ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చర్చను ప్రారంభించారు.

అయితే మంత్రివర్గం ఏలాంటి నిర్ణయం చేయలేదు. సంస్థా కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశంలో పాల్గొనడానికి శ్రీ వీరేంద్రపాటిల్ నేడు ఢిల్లీ వెడుతున్నారు. తిరిగి వచ్చాక ఆయన యీ విషయమై మళ్ళీ తమ సహచరులతో చర్చిస్తారు.

శ్రీ పాటిల్ నేటి సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శాసన సభ పూర్వాపరాలను గురించి మాత్రమే తాము చర్చించామని తెలియ జేశారు. ఎలాంటి నిర్ణయం చేయలేదన్నారు. శాసన సభలో మీకు మెజారిటీ వున్నప్పటికీ, మధ్యంతర ఎన్నికలను గురించి మీరెందుకు ఆలోచిస్తున్నారని అడగ్గా, ఈవడంటే తమకు మెజారిటీవున్నదని, కాని లోక్‌సభకు మధ్యంతర ఎన్నికల తర్వాత ఏమవుతుందో ఎవరికి తెలుసునని ఆయన అన్నారు.

లోక్‌సభ రద్దు అవంతరం తాజా పరిణామాలను గురించి తాము చర్చించామని ఆయన తెలియ జేశారు.

ప్రశ్న: ఇతర పార్టీలలో ఎన్నికల సర్దుబాట్లపై లక్నో తీర్మానం అమలు విషయంలో మీ అభిప్రాయం ఎందుకు ప్రకటించలేదు?

శ్రీ పాటిల్:నేనిప్పుడేమీచెప్పదలచుకోలేదు. పాత్తుసుగురించి ఎవరూ ఏమీమాట్లాడలేదు. లక్నోతీర్మానంకూడాఎన్నికలసర్దుబాట్లనుగురించి మాత్రమే ప్రస్తావించింది. ఆయా నియోజక వర్గాలలో మా విజయావకాశాలను పరిగణలోకి తీసుకుని మా అభ్యర్థులను నిర్ణయించేకాలంలోనే నేను ఈ విషయం తీవ్రంగా ఆలోచించగలను.

ఎన్నికల సర్దుబాట్లు గురించిగాని, పాత్తుల గురించిగాని ప్రస్తుతం తాము ఏమీ చెప్పదలచుకోలేదని ఆయన అన్నారు.

సర్దుబాట్లు లోక్ సభ ఎన్నికల కోసం జరుగుతాయా, రాష్ట్ర శాసన సభ ఎన్నికల కోసం జరుగుతాయా అని ప్రశ్నించగా,రెండింటికీజరుగుతాయనీ ఆయన తెలిపారు. కాని ప్రస్తుతం తాము దీనిపై ఎలాంటి నిర్ణయం చేయబోవడం లేదన్నారు.

ఎన్నికల సర్దుబాట్లను గురించి నిర్ణయించేప్పుడు రాష్ట్ర సంస్థలతో సంప్రదిస్తామని, కేంద్ర పార్లమెంటరీ బోర్డు స్పష్టం చేసివున్నదని, ఆయన అన్నారు.

డి ఎం. కె. వ్యూహం

పార్లమెంటరీ బోర్డు చర్చ

మద్రాసు, డిశంబరు 29 : లోక్‌సభకు జరుగనున్న మధ్యంతర ఎన్నికల్లో డి. ఎం.కె. అనుసరించే వ్యూహం గురించి డి. ఎం. కె. పార్లమెంటరీ బోర్డు నేడు చర్చించింది. పార్టీ అధ్యక్షుడు శ్రీ కరుణానిధి సమావేశానికి అధ్యక్షత వహించారు.

అయితే రాష్ట్ర శాసనసభ రద్దును గురించిన ప్రస్తావన ఈ చర్చల్లో రాలేదు. అలాంటి ప్రతిపాదన ఏదీలేదని, శ్రీ కరుణానిధి పత్రికా విలేకరులతో చెప్పారు.

శాసన సభ రద్దు గురించి మీ అభిప్రాయాలేమిటని అడగ్గా, పార్టీ అభిప్రాయాలే తమ అభిప్రాయాలని ఆయన జవాబిచ్చారు.

శాసన సభ ఎన్నికలను గురించి పార్టీ నిర్ణయం చేయడానికి సమయం వచ్చిందని తాము భావించడం లేదని ఆయన అన్నారు.

శాసనసభకు యిప్పుడు ఎన్నికలు జరపాలంటే పెట్కు సమస్యలు ఎదుర్కొనవలసి వున్నదని, శ్రీ కరుణానిధి చెప్పారు. ఎన్నికల నిధికి లక్ష్యంగా పెట్టుకున్న మొత్తాన్ని పార్టీ యింకా స్వీకరించలేదని, రెండువందల మందికి పైగా అభ్యర్థులను ఎన్నికచేయడానికి తగిన వ్యవధి కూడా లేదని, ఆయన అన్నారు. తమిళనాడు నుంచి గల 39 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ఎన్నిక చేయడం తేలిక అని ఆయన పేర్కొన్నారు.

ఇతర పార్టీలతో ఎన్నికల ఒప్పందాలు కుదుర్చుకొనడానికి, లోక్‌సభకు అభ్యర్థుల ఎన్నిక నిమిత్తం పార్లమెంటరీ బోర్డు రాష్ట్రంలో సర్వటానికి అధికంగా వ్యవధి వుండగలందులకుగాను పార్టీ కార్యనిర్వాహక వర్గం, సర్వసభ్య మండలుల సమావేశం జనవరి 11వ గాక జనవరి 3వ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయన వివరించారు.

రాష్ట్రశాసన మండలిలో ఒక స్వతంత్ర సభ్యుడు మరణించిన కారణంగా ఏర్పడిన ఖాళీ భర్తీ చేయడానికి పార్టీ అభ్యర్థిగా శ్రీ ఇ. ఎం. పానీఫాను పార్లమెంటరీ బోర్డు ఎన్నిక చేసింది. ఈ ఎన్నిక జనవరి 12 న జరుగుతుంది. నామినేషన్ల స్వీకరణకు డిశంబర్ 31 ఆఖరి రోజు.

మహారాష్ట్రీ అసెంబ్లీ

నాగపూర్, డిసెంబర్ 29 : మహారాష్ట్ర శాసనసభను రద్దువరచాలా అక్కర్లేదా అన్న అంశాన్ని రాష్ట్ర మంత్రివర్గం ఇంకా పరిశీలిస్తూనే వున్నదని, మహారాష్ట్ర శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ నేడు రాష్ట్ర శాసన సభలో చెప్పారు.

రాష్ట్ర మంత్రివర్గం నిన్న రాత్రి ఈ సమస్యపై చర్చ జరిపిందని, అయితేఇంతవరకు నిర్ణయమేమీ జరగలేదని, ఆయన తెలిపారు.

ఈ సమస్యపై ఇంకా సమాలోచనం రాబట్టడానికి ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించగా, ప్రస్తుతం ఏ విషయం చెప్పడం ఉచితం కాదని మంత్రి అన్నారు.

ఒరిస్సాలో

భువనేశ్వర్, డిశంబరు 29 : ఒరిస్సాలో స్వతంత్రపార్టీ నాయకత్వాన ఉన్న మంత్రి వర్గంలో భాగస్వామిగా ఉన్న జనకాంగ్రెసు పార్టీ ఒరిస్సా శాసనసభనుకూడా రద్దు చేసి, లోక్‌సభ సీట్లతోపాటు శాసనసభకు ఎన్నికలు జరిపించాలని కోరుతున్నది.

జనకాంగ్రెస్ కార్యదర్శి, ఇరిగేషన్ మంత్రి శ్రీ సురేంద్రనాథ్‌పట్నాయక్, జనకాంగ్రెస్ మంత్రులు, ప్రముఖ శాసనసభ్యుల సమావేశానంతరం నేడీ విషయాన్ని విలేఖరులకు తెలియజేశారు.

కొత్తకాంగ్రెసు మినహా అన్ని పార్టీలతో సీట సరుబాటు

ఎస్.ఎస్ పి. ఎన్నికల వ్యూహంపై పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రకటన

పూనా, డిశంబరు 29: ఉత్తరప్రదేశ్ శాసన సభలో నేరనిరోధక చట్టం ఆమోదింపబడిన కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని ఎస్. ఎస్. పి. శాసన సభ్యులపై తీసుకొన వలసిన చర్య, ఎస్. ఎస్. పి. జాతీయ సంఘం తన రాజకీయ తీర్మానం ముసాయిదా ఖరారు పరచడంలో ఇంకా ప్రధాన అవరోధంగా వున్నది.

మూడు రోజులు పాటు జరిగిన తీవ్ర చర్చ అనంతరం ఎస్. ఎస్. పి. జాతీయ సంఘం ఉత్తరప్రదేశ్ సమస్య మినహా మిగతా అన్ని సమస్యలలోను దాదాపు ఏకాభిప్రాయానికి వచ్చింది.

సంయుక్త కార్యదర్శి శ్రీ సిన్హాలాల్ సురాగా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, జాతీయ సంఘం రెండు ప్రధానాంశాలను ఎదుర్కొంటున్నదని చెప్పారు.

ఎస్. ఎస్. పి. శాసన సభ్యులు ప్రభుత్వం నుంచి వైదొలగి, బయట నుంచి ఎస్. వి.డి. ప్రభుత్వాన్ని బలపరచడం లేక మార్చి 31 వరకు ఎస్. ఎస్. పి. మంత్రులు ప్రభుత్వంలో కొనసాగి, అప్పటికీ పరిస్థితులు సరిదిద్దుకోక పోతే మంత్రులను రాజీనామా చేయవలసిందిగా కోరాలా? అన్నది ఈ రెండు అంశాలని అన్నారు.

మహాసభకు సమర్పించడానికి తుది ముసాయిదా రూపొందడానికి ముందు అంగీకార యోగ్యమైన పరిష్కారం సాధించడానికి ఇంకా కృషి జరుగుతున్నదని ఆయన చెప్పారు. ఒప్పందం ఏమీ కుదరక పోతే, రెండు అంశాలు కూడా ప్రతినిధుల ముందు పెట్టడం జరుగు తుందన్నారు.

ఉత్తరప్రదేశ్ సమస్యకు ఈ మహాసభలో అధికప్రాధాన్యత నిస్తారని. ఆ రాష్ట్రప్రతినిధులు చాలా మంది ఇక్కడకు వచ్చారు.

రాబోవు ఎన్నికల దృష్ట్యా తమ పార్టీ అభ్యర్థులకు తోడ్పడేందుకు ఎస్. ఎస్. పి. మంత్రులు అధికారంలో కొనసాగాలని కొందరు భావిస్తున్నారు. మంత్రులు రాజీనామా చేయడంవల్ల ప్రజల ముందు ప్రతిష్ఠ మరింత పెరగగలదని మరి కొందరు భావిస్తున్నారు.

శ్రీ కర్పూరీఠాకూర్ నాయకత్వాన బిహార్‌లోని ఎస్. వి. డి. మంత్రివర్గాన్ని కూడ మార్చి 31 నాటికి ఆమోదింపబడిన కార్యక్రమం అనులు జరపాలని కూడా కోరడం జరిగింది.

లోక్‌సభకు రాబోవు ఎన్నికలలో పోటీచేసే ఎస్. ఎస్. పి. అభ్యర్థుల జాబితాను తయారు చేయడానికి కూడా ఇక్కడ కృషి ప్రారంభమయింది.

కొత్తకాంగ్రెసు మినహా అన్ని పార్టీలతోనూ ఎస్. ఎస్. పి. సీట్లసర్దుబాట్లు చేసుకుంటుందని శ్రీ సురవా చెప్పారు. అయితే తాము లోగడ గెలుపొందిన అన్ని స్థానాలలోనూ ద్వితీయస్థానం వచ్చిన అన్ని నియోజక వర్గాలలోనూ ఎస్. ఎస్. పి. పోటీ చేయగలదని తెలుస్తోంది.

సీట్లసర్దుబాట్లను గురించి చర్చించడానికి జనవరి 1 లేక 2వ తేదీన సమావేశం ఏర్పాటు చేయాలని సూచిస్తూ కొత్తకాంగ్రెస్‌మినహా అన్ని పార్టీలకు ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ లేఖలు వ్రాశారు.

సంస్థా కాంగ్రెసు, రిపబ్లికన్‌పార్టీ (కోబ్రగడే వర్గం) పి. ఎస్. పి.ల మంచి అప్పుడే సమాధానాలు వచ్చినవి. అయితే తమ పార్టీ మహాసభ జరగనున్నందున శ్రీ పెర్నాండెజ్ సూచించిన తేదీలు తమకు అనుకూలం కానవి పి. ఎస్. పి. తెలిపింది.

ఎస్. ఎస్. పి.

కేంద్ర నాయకత్వంపై సభ్యుల విమర్శ

ప్రధాన కార్యదర్శి నివేదికపై నిన్న జరిగిన చర్చలో పార్టీ నాయకత్వంపై సభ్యులు తీవ్రంగా విమర్శించడం జరిగింది.

మహారాష్ట్రకు చెందిన శ్రీ సదాశివరావ్ తల్కర్, బీహార్‌కు చెందిన శ్రీ కపిలదేవ్‌సింగ్, బెంగాల్‌కు చెందిన శ్రీ లక్ష్మణ్‌సింగ్‌సహాయ్‌లు ప్రధానంగా కేంద్ర నాయకత్వంపై దాడి చేస్తూ పార్టీ నైతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, రెండదారిలో

కడప మునిసిపాలిటీ — ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా 1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83వ సెక్షన్ అనుసరించి 25-6-1970 తేది 72 నెం. గల తీర్మానములో కడప పురపాలకసంఘమువారు భవనములు మరియు ఖాళీ స్థలములపై కడపు చట్టములోని సెక్షన్ 81 మరియు 85 మేరకు ఆస్తిపన్ను విధించుటకు ఉద్దేశించి కడపు ఉద్దేశమును 81, [2] సెక్షను లనుసరించి పబ్లికేషను లోపలి మరియు 14-7-70 తేది ఆంధ్రపత్రికలోను ప్రకటన తేదీ లగాయతు ఒక నెల లోపల అక్షేపణలున్నచో కడప మునిసిపల్ కౌన్సిలు వారికి తెలుపుకొనవలసినదిగా ప్రకటింపబడ్డదనది.

పై నిర్ణయించిన గడువు కాలం లోపల అందిన అక్షేపణలను కౌన్సిలువారు నియమానుసారంగా పరిశీలించి 31-8-70 తేది 134 నెం. తీర్మానములో మరియు 31-10-70 తేది 188 నెం. తీర్మానంలో కడపు ఆస్తిపన్ను ఇందులో జతపరుపబడిన షెడ్యూలు రేట్లును అమలు జరుపబడునని తీర్మానించియున్నారు. కావున కడపు షెడ్యూలు నాలాల రేట్లు 1-4-1971 తేది నుండి తిరుగా ప్రచురించునంతవరకు విధించబడును.

1965 వ సం.పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 85 [2] [ఎ] సెక్షను మేరకు స్వంతదారుని ఉపయోగములోనుండు ఇండ్లపై, ఖాళీ స్థలములపై లేక రెండంటి మూల భవనము విలువపై గ్రేడు వారి ప్రకారము ఆస్తిపన్ను విధింపు.

1.4.1971 నుండి అర్ధ సం.నకు విధింపబడు మూల ధనము విలువపై గ్రేడువారి రేట్లు

వరుస నెంబరు	ఆస్తిపన్ను వివరము	పట్టణ ప్రదేశములలో	పట్టణ ప్రదేశములలో	పట్టణ ప్రదేశములలో	పట్టణ ప్రదేశములలో
		రు. 10,000 ల వరకు	రు. 10,001 నుండి 20000 ల వరకు	రు. 20,001 పైన	
1.	సాధారణ పన్ను	4.375%	0.12%	0.16%	0.215%
2.	నీటి సరఫరా మరియు మురుగునీటికాలువల పన్ను.	5.375%	0.15%	0.20%	0.25%
3.	దీపముల పన్ను	1.75%	0.065%	0.07%	0.08%
4.	పాయిఖానా వగైరా పారిశుద్ధ్యములకు పన్ను	1.75%	0.065%	0.07%	0.08%
	మొత్తము	13.25%	0.40%	0.50%	0.625%

[అ] 1965 వ సం.పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 88 [5] [iii] సెక్షను నిబంధనకు లోబడి మూల ధనము రు. 400 లు అంతకు లోబడి విలువగల ఖాళీ స్థలములపై మరియు ఇండ్లపై ఆస్తిపన్ను మినహాయించదమ్మైనది.

[ఆ] మంచినీటి సరఫరా పన్ను మరియు మురుగునీటి కాలువల పన్ను 9:1 నిష్పత్తిలో నుండును.

Note:— పై రేట్ల ప్రకారము విధించిన ఆస్తిపన్నుకు అదనముగా:—

[i] విద్యా పన్ను మూల ధనము విలువపై అర సంవత్సరమునకు 0.10% ప్రకారము విధించబడును.

[ii] గ్రంథాలయ పన్నుకు సంబంధించిన చట్టము క్రింద ఆస్తిపన్నుపై ప్రతి రూపాయకు రు. 0—04 ల ప్రకారము గ్రంథాలయ పన్ను విధించబడును.

[iii] సవరించబడిన 1958 వ సం.పు ఆంధ్రప్రదేశ్ అర్బన్ పరియాల [సర్‌చార్జి ఆన్ ప్రాపర్టీ టాక్సు] చట్టము క్రింద భవనముల ఆస్తిపన్నుపై సర్‌చార్జి విధించబడును.

[iv] సవరించబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి జి. ఒ. యం. యస్. నెం 41 యం.ఎ. 25—1—1968 తేది నందు పొందుపరచబడి అప్పుడప్పుడు సవరించబడిన రూల్సు మేరకు మరియు 31—12—1969 తేది 229 నెంబరు గల కౌన్సిలు తీర్మానము నందు ఆమోదించిన రేట్ల ప్రకారము ఇండ్ల మరియు స్థలముల మూల ధనము విలువ మధింపు చేయబడును.

[2] 1965 వ సం.పు మునిసిపాలిటీల చట్టములోని 85 [2] [బి] సెక్షను క్రింద అద్దెకు యిచ్చు ఖాళీ స్థలములు, ఇండ్లు లేక రెండంటి పైన అద్దె విలువపై గ్రేడు వారి ప్రకారము ఆస్తి పన్ను విధింపు.

1.4.1971 నుండి అర్ధ సం.నకు విధింపబడు అద్దె విలువపై గ్రేడువారి రేట్లు

వరుస నెంబరు	ఆస్తిపన్ను వివరము	పట్టణ ప్రదేశములలో	పట్టణ ప్రదేశములలో	పట్టణ ప్రదేశములలో
		రు.600 ల వరకు	రు. 601 నుండి రు. 1200 ల వరకు	రు 1201 పైన
1.	సాధారణ పన్ను	4.375%	4.375%	4.40%	4.50%
2.	నీటి సరఫరా మరియు మురుగునీటికాలువల పన్ను	5.375%	5.375%	5.40%	5.50%
3.	దీపముల పన్ను	1.75%	1.75%	1.85%	1.875%
4.	పాయిఖానా వగైరా పారిశుద్ధ్యములకు పన్ను	1.75%	1.75%	1.85%	1.875%
	మొత్తము	13.25%	13.25%	13.50%	13.75%

[అ] 1965 వ సం.పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 88 [5] [iii] సెక్షను మేరకు రు. 36/—లు అంతకు లోపు సంవత్సరపు అద్దె విలువగల ఖాళీ స్థలములు మరియు ఇండ్లపై ఆస్తిపన్ను మినహాయించదమ్మైనది.

[ఆ] మంచినీటి సరఫరా పన్ను మరియు మురుగునీటి కాలువల పన్ను 9:1 నిష్పత్తిలో నుండును.

Note:— పై రేట్ల ప్రకారము విధించిన ఆస్తి పన్నుకు అదనముగా—

[i] విద్యా పన్ను సంవత్సరపు అద్దె విలువపై అర సంవత్సరమునకు 2.0% ప్రకారము విధించబడును.

[ii] గ్రంథాలయ పన్నుకు సంబంధించిన చట్టము క్రింద ఆస్తిపన్నుపై ప్రతి రూపాయకు రు. 0—04 ల ప్రకారము గ్రంథాలయ పన్ను విధించబడును.

[iii] సవరించబడిన 1958 వ సం.పు ఆంధ్రప్రదేశ్ అర్బన్ పరియాల [సర్‌చార్జి ఆన్ ప్రాపర్టీ టాక్సు] చట్టము క్రింద భవనముల ఆస్తిపన్నుపై సర్‌చార్జి విధించబడును.

[iv] సవరించబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి జి. ఒ. యం. యస్. నెం 41 యం.ఎ. 25—1—1968 తేది నందు పొందుపరచబడి అప్పుడప్పుడు సవరించబడిన రూల్సు మేరకు ఇండ్ల మరియు స్థలముల అద్దె విలువ మధింపు చేయబడును.

[3] 1965 వ సం.పు మునిసిపాలిటీల చట్టములోని సెక్షను 85 [3] [బి] మేరకు నివాసమునకు వుపయోగించని మరియు ఇండ్ల అవరణములోను ప్రత్యేక లేని ఖాళీ స్థలములకు ఆస్తి పన్ను విధింపు.

వరుస నెంబరు	ఆస్తి పన్ను వివరము	పట్టణ ప్రదేశములలో పన్ను మూల ధనము విలువపై ప్రతి అర్ధ సం.నకు	1-4-1971 తేదినుండి అర్ధ సం.నకు మూల ధనము విలువపై విధించబడు పన్ను.
1.	సాధారణ పనులకు పన్ను	0.25%	0.125%
2.	నీటిసరఫరా మరియు మురుగునీటికాలువ పన్ను	0.25%	0.125%
3.	దీపముల పన్ను	0.0625%	0.10%
4.	పాయిఖానా వగైరా పారిశుద్ధ్యములకు పన్ను	0.0313%	0.05%
	మొత్తం	0.5938%	0.40%

Note:— అదనముగా విద్యా పన్ను మరియు గ్రంథాలయ పన్ను వసూలు చట్టములోని నిబంధనలకు లోబడి ఈ క్రింది విధముగా విధించబడును.

[i] విద్యాపన్ను అర్ధ సంవత్సరంనకు మూలధనము విలువపై 0—12 విధింపబడును.

[ii] గ్రంథాలయ పన్ను ఆస్తి పన్నుపై ప్రతి రూపాయికి రు. 0—04ల ప్రకారము విధింపబడును.

[iii] నీటి సరఫరా పన్ను మరియు మురుగునీటి కాలువల పన్ను 9:1 నిష్పత్తిలో నుండును.

[iv] 1965 వ సం.పు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 88 [5] [3] సెక్షను నిబంధనకు లోబడి మూల ధనము రు. 400 లు అంతకు లోబడి విలువగల ఖాళీ స్థలములపై ఆస్తి పన్ను మినహాయించదమ్మైనది.

[4] 1965వ సం.పు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 85 [3] [బి] మేరకు నివాసమునకు ఉపయోగించని మరియు ఇండ్ల అవరణములోను మరియు

చిట్ టెండరు నోటీసు

సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసు

పంచాయతీరాజ్ డిపార్టుమెంటు, ఏలూరు, (స. గో. జిల్లా)

చిట్ టెండరు నోటీసు నెం. 6/70 M తేది 25—12—70

నీలుచేయబడిన టెండర్లు నిర్ణయించబడిన ఫారములో ఈ క్రింద నుదహరించిన పనికి మూసిన టెండింగ్ యింజనీరు (పంచాయితీ రాజ్) ఏలూరు వారిచే ది. 12—1—71 సాయంత్రము 4—00 గంటల వరకు వారి ఆఫీసులో తీసుకొనబడును. అదే రోజున సాయంత్రము 4—15 గంటలకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు ఎగ్జిక్యూటివ్ యింజనీరు (పల్లా పరిషత్) కృష్ణాజిల్లా, చిలకలపూడివారిచే ది. 7—1—71 నుండి 11—1—71 వరకు ఆఫీసు పనిచేయు వేళలందు ఆ పనికి నిర్ణయింపబడిన టెండరు ఫారము ఖరీదు (ట్రెజరీ లేక స్టేట్ బ్యాంక్‌లోగాని చెల్లించిన చలానాను జతపరచిన దరఖాస్తు యిచ్చిన వారికి యివ్వబడును. టెండరు ఫారముల ఖరీదు కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సుకున్నూ, సేల్సుటాక్సు 12—ఎ జనరల్ సేల్సుటాక్సు కున్నూ జమచేసి వేరు వేరు చలానాలను యివ్వవలెను.

ఏ ఒక్క టెండరు గాని వేక అన్ని టెండర్లుగాని ఏ కారణమున్నూ తెలుపకయే త్రోసి వుచ్చుటకు సూపరింటెండింగ్ యింజనీరు (పంచాయితీ రాజ్) ఏలూరువారు అధికారం కలిగియున్నారు.

ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు మరియు సెల్సెస్టి సర్టిఫికెట్టులను తప్పని సరిగా టెండర్లతో జతపరచవలెను.

ఈ పనికి టెండరుకు నిర్ణయించిన ప్రథమ దరావత్తు కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సుకు జమకట్టబడిన చలానాను జతపరచవలెను. చలానా జతపరచని టెండరు తప్పని సరిగా త్రోసివుచ్చబడును. అనంతర్వాత్తు టెండర్లు మరియు షరతులతో కూడిన టెండర్లు అంగీకరించబడవు.

మిగతా వివరములు ఆఫీసులో టెండరు నోటీసు చూచి తెలుసుకొన వలెను.

వ. నెం	పని పేరు	ప్రథమ దరావత్తు	కాంట్రాక్టు వర్తతి	పనిపూర్తిచేయుటకు నిర్ణయించిన కాలము	ఒక్కొక్క టెండరు ఖరీదు	అమ్మకం పన్ను.
		రు.			రు.	రు.పై
1.	చి వ్వా పుర ముపద్ద గుండేరు కాలువమీద బ్రిడ్జి నిర్మాణము	11250	ఎల్.ఎస్.	12మాసములు	25	0-75

(సం) వి. వి. ఆర్. శంకర్,
సూపరింటెండింగ్ యింజనీరు,
(పంచాయితీ రాజ్)

ఏలూరు.
తేది 23-12-70

ఆదవాని పురపాలక సంఘము — ప్రకటన

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము యొక్క సెక్షను 83 ననుసరించి ప్రకటన

ఈ ప్రకటన మూలముగా అందరికి తెలియజేయడ మేమనగా 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము సెక్షను 83 ననుసరించి 2—3—1970 తేదినాటి ప్రకటనకు పాక్షిక సవరణ ఏమనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు వుత్తరువు మెమో నం. 700—OP—1 రూల్సు 70—3 యం. ఏ తేది 10—9—1970 అతేశానుసారము 1965 వ సంవత్సరపు పురపాలక సంఘముల చట్టముయొక్క సెక్షనులు 85 తో సహా చదువబడిన 81 వ సెక్షను మేరకు వ్యవసాయ నిమిత్తము ఉపయోగపడే భూములపై ఆస్తిపన్ను సంవత్సరపు వారి బదులు అర్ధ సంవత్సరపు వారిగా, ఆదవాని పురపాలక సంఘము వారు నెం. 247 తేది 27—11—70 గల తీర్మానమలో 1—4—1970 నుండి తిరిగి మరొక ప్రకటన నివ్వ వర్తింతము అవలంబో వుండుటకుగాను దీనితో జతపరచిన షెడ్యూలులో ఉదహరించిన విధముగా విధించుటకు తీర్మానించియున్నారు.

షెడ్యూలు

వ్యవసాయ నిమిత్తం ఉపయోగించబడు భూములపై ఆస్తిపన్ను 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము సెక్షను 85 [4] ననుసరించి ఆదోని పురపాలక సంఘము పరిధ్యాలోగల వ్యవసాయ భూములపై, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపువారి జి. ఒ. యం. ఎస్. నం. 953 యం. ఎ. తేది 16—12—69 అతేశానుసారము ఆయా భూములపై చెల్లించబడు భూమి శిస్తులపై సంవత్సరమునకు 100 శాతము ఆస్తిపన్ను విధింపుకుబదులు సద్రిప్రభుత్వపు ఉత్తరువు నెమో నం. 700—OP—1 రూల్సు 70—3 యం. ఏ. తేది 10—8—1970 మేరకు సద్రిద్యవసాయ భూములకై అందుపై చెల్లించు భూమిశిస్తులో 50 శాతం అర్ధ సంవత్సరమునకు విధించబడును.

ఆస్తిపన్ను వివరము	జి. ఒ. యం. యస్. నెం. 953 యం. ఎ. తేది 16—12—69 మేరకు విధించిన రేటు	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు మెమో నెం. 700 OP—1 రూల్సు 70—3 M A తేది 10.9.70 మేరకు సవరించి 1-4-70 నుండి విధింపబడు రేట్లు
1. సాధారణపన్నుల నిమిత్తం పన్ను	భూమిశిస్తుపై సంవత్సరమునకు 60 శాతం	భూమిశిస్తుపై సంవత్సరమునకు 30 శాతము
2. సారిశుద్ధ్యపు పన్ను	భూమిశిస్తుపై సంవత్సరమునకు 30 శాతము	భూమిశిస్తుపై సంవత్సరమునకు 15 శాతం.
3. విద్యుద్ దీపముల పన్ను	భూమిశిస్తుపై సంవత్సరమునకు 10 శాతము.	భూమిశిస్తుపై సంవత్సరమునకు 5 శాతము

గమనిక:—

1. 1920 ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యచట్టం నిబంధనలు ననుసరించి ఆస్తిపన్నుపై 9 శాతము చొప్పున విద్యాపన్ను 1—4—70 నుండి విధించుట కొనసాగింపబడునని కూడ ప్రకటించదమ్మైనది.

2. సవరింపబడిన 1960 వ సం.పు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చట్టము సెక్షన్ 20 ననుసరించి ఆస్తిపన్నులో ఒక రూపాయకు 4 పైసలు చొప్పున గ్రంథాలయ సెస్సుకూడ 1—4—70 నుండి విధింపబడునని కూడ ప్రకటించదమ్మైనది.

ఆదోని పురపాలక సంఘము,
తేది 18—12—70

[సంతకము] ఏ. శ్రీరంగనాయకులు
కార్యదర్శి.

ప్రత్యేక లేని రైల్వే ఖాళీ స్థలములకు [బిడువు] ఆస్తి పన్ను విధింపు.

వరుస నెంబరు	ఆస్తి పన్ను వివరము	ప్రస్తుతమున్న పన్ను మూలధనము విలువపై ప్రతి అర్ధ సం.నకు	1—4—1971 తేది నుండి అర్ధ సం.నకు మూలధనము విలువపై విధించబడు పన్ను
1.	సాధారణ పనులకు పన్ను	0.25%	0.125%
2.	నీటిసరఫరా మరియు మురుగు నీటి కాలువ పన్ను	0.25%	0.125%
3.	దీపముల పన్ను	0.0625%	0.10%
4.	పాయిఖానా వగైరా పారిశుద్ధ్యములకు పన్ను	0.0313%	0.05%
	మొత్తం	0.5938%	0.40%

Note:— అదనముగా విద్యా పన్ను మరియు గ్రంథాలయ పన్ను వసూలు చట్టములోని నిబంధనలకు లోబడి ఈ క్రింది విధముగా విధించబడును.

[iii] విద్యా పన్ను అర్ధ సంవత్సరం నకు మూల ధనము విలువపై 0—12% విధింపబడును.

[ii] గ్రంథాలయ పన్ను ఆస్తి పన్నుపై రూపాయికి రు. 0—04 ల ప్రకారము విధింపబడును.

[iii] నీటి సరఫరా పన్ను మరియు మురుగునీటి కాలువల పన్ను 9:1 నిష్పత్తిలో నుండును.

[iv] 1965 వ సం.పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని [88] [5] [iii] సెక్షను నిబంధనకు లోబడి మూల ధనము రు 400/— లు అంతకు లోబడి విలువగల ఖాళీ స్థలములపై ఆస్తి పన్ను మినహాయించదమ్మైనది.

మునిసిపల్ ఆఫీసు,
తేది 18—11—70.

సి హెచ్. ఎస్. ఆర్. ఆంజనేయశర్మ
సెక్రటరీ.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషను ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజన్ ఆఫీసు

ఇండస్ట్రియల్ (పుడెన్షియల్ ఇన్సూరెన్సు) కంపెనీవారు శ్రీ అన్నవరపు లాగభూషణం, బందరు వారిపై జారీచేసిన 85148174 నెంబరు పాలసీ పోయింది. దొన్నికేటు పాలసీ జారీ చేయుటకు ఎవరికైనా ఏట్టి అభ్యంతరములు వున్న ఎడల నేటినుండి 15 రోజుల లోపు తెలియపరచవలెను.

మచిలీపట్నం
28-12-70 } (సం) మాకర్ల రామారావు
డివిజనల్ మేనేజరు

మా మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు కాస్కాన్ ప్లేస్ బాటరీ తయారీదార్లు జరుపుకోవే పండుగలో! మెరుపు బహుమతి
తు తుది అక్షరము
డ్రా తేది: 1—1—71
టిక్కెట్ రు. 1/-

రోజువారీ డ్రా ఫలితములు
డ్రా తేది: 27—12—70
రు. 5000 ప్రైజు నెం. H884403
రు. 500 ప్రైజు పొందిన నెంబర్లు 7.
C. 696400 A. 334635
H. 217325 H. 918851
F. 922749 H. 879972
G. 727336
ఇతర సిరీస్‌లోగల పై నెంబర్లకు ఒకటికి రు.50వంతున 56కన్సోలేషన్ ప్రైజులు
స్పెషల్ పీస్ బహుమతి
రు. 5000 + స్కూటరు
టిక్కెట్టు నెం. E. 646499
డైరెక్టర్ స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

మందరాము రేసులు
1970-71
శుక్రవారం 1—1—1971
ది గవర్నర్స్ కప్ & ది పాల్‌ఇండియా హాక్స్
ది మైసూర్ రేస్ క్లబ్ కప్
ఆదివారం 3—1—1971
దిరాధా మెమోరియల్ కప్ & డిస్టింక్షన్స్ కప్

పుస్తకములు

పండు పైన్సు 1971

[illegible]	రూ	3—00
[illegible]	,,	4—00
[illegible]	,,	5—00
[illegible]	,,	10—00
[illegible]	,,	12—00
[illegible]	,,	20—00
[illegible]		

లాపలేసు

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే నడుపబడుచున్న అగ్రికల్చరల్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు తెలుగులో 3 నెలలు శిక్షణ. ఈ కోర్సు ఫీస్ అయిన వారు అగ్రికల్చరల్ డిపార్టుమెంట్‌లోను హైస్కూలునందు, పంచాయితీ సమితులలోను, క్రాప్ట్ టీచర్లు, ఫీల్డుమెన్‌గ పనిచేసే వెలకు 130 రూ.నుండి 200 రూ. వరకు జీతము పొందవచ్చును. 8వ తరగతి పాస్ అర్హత. ఎస్. ఎస్. ఎల్.సి., పి. యు. సి., సెకెండరీ స్కూల్ లేక ఫైనల్ అయిన విద్యార్థులు, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హస్తలు గలదు. వయస్సులో నిమిత్తములేదు, వివరములకు: అప్లికేషన్‌కు రూ. 1—25వ ఎం. ఒ. చేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్,
టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ సెంటర్,
కెనాల్ రోడ్, రాజోలు. తూ. గో. జిల్లా.

హోమియోషధి

తెలుగు, ఇంగ్లీషు, ఆరబం, కన్నడములభాషలలో హోమియోపాథిక్ యందు సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ చక్కగా వివరముగా బోధింపబడును. ఇండియాలో ఉత్తమమైనది. ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్,
6, ప్రిన్సింగర్ వీధి, మద్రాసు—1.

నిరోధ్
కుటుంబ నియంత్రణకు
సులువైన, సురక్షితమైన పద్ధతి
ఈనాడు, పిల్లలు యాదృచ్ఛికంగా కాక కోరుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్టు చేసుకోవచ్చు. పిల్లలు పుట్టటాన్ని మీ కోరిక ప్రకారం వాయిదా వేసుకునే శక్తి మీకు నిరోధ్ యిస్తుంది. నిరోధ్ (కండోమ్) సులువైనది, సురక్షితమైనది కాబట్టి ప్రపంచమంతటా దానిని వుపయోగిస్తున్నారు. నిరోధ్‌ను వుపయోగించటంవల్ల మీ ఆరోగ్యం దెబ్బతినదు. నిరోధ్ మేలిరకం రబ్బరుతో తయారుచేయబడినది. దానికి ప్రభుత్వం సబ్సిడీయిస్తోంది. అందువల్లనే 15 పైసలకూ 3 చొప్పున తక్కువ ధరకు నిరోధ్‌ను అమ్ముతున్నారు నిరోధ్ రబ్బరు కొరుసులను కిరాణా దుకాణాలు, మందుల షాపులు, జనరల్ మర్చెంట్లు, కిళ్లీ దుకాణాలు మొదలైన చోట్ల అమ్ముతున్నారు. తమకుటుంబం కుంచించుకోవాలనే పురుషులకు—నిరోధ్

SEGI
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్ట్రాండ్ స్ట్రీట్ బాక్స్, 45 ఫ్లోర్ దస్షివాలా రోడ్, బొంబాయి—1.
పోర్టు బ్లయర్ / మద్రాస్
t.s.s. సేట్ ఆఫ్ బాంబే
పై నౌక ప్రయాణికులతోను & సరకులతోను పోర్టు బ్లయర్‌నుండి 30 12-70 తేదీన మద్రాసు చేరుకొనును. నౌక రేవుచేరిన వెంటనే ప్రయాణీకులు నౌకనుండి దింపబడుదురు.
పోర్టుబ్లయర్‌కు వెళ్లదలచిన ప్రయాణీకులకు, నౌక మద్రాసు చేరినది మొదలు టిక్కెట్లు ఇవ్వబడును. వివరములకు ఏజంట్లు:
కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్&కో,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు- 1.
ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA'
(3 Lines)

ఆకాశవాణి

గురువారం, డిసెంబర్ 31

హైదరాబాద్—ఎ

(403.4 మీ)

ఉ:—6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాఠం 7.45 సంకీర్తన 8.30 విజయవాడవలె.

మ:—12.05 చిత్రగీతి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 టి. వి. రంగనాయకి 1.40 చిత్రగీతి.

సా:—5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామజిల్లా 7.15 వ్యవసాయం 7.30 సంగీతోత్సవం 8.30 మీరు కోరిన పాటలు 9.15 1970 ఒక సమీక్ష 9.30 జనగణమన.

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత 6.45 ఇయాల్ 7.15 యువభారతి 7.45 సుగం సంగీత 8.00 పాశ్చాత్య సంగీతం 8.30 ఫిల్మ్ సంగీతం.

మ:—2.00 లాల్‌గిరిజీ : బ్లా 2.20 తబ్లా 2.50 సుగం సంగీత్.

రా:—5.30 యువభారతి 6.00 ఫిల్మ్ సంగీతం 6.30 వార్తా సమీక్ష 7.15కదంబ కార్యక్రమము 7.45 ఫిల్మ్ సంగీతం 8.30 సుగం సంగీత్ 9.00 చిత్రఝరి 10.35 జనగణమన.

జయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 పాలం పనులు 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాఠం 7.45 సుబద్ధ సంగీత్ 8.30 నాదస్వరం.

మ:—11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 నాదస్వరం 1.40 పసిడి పంటలు 2.01 చల్లపల్లి కృష్ణమూర్తి.

సా:—5.30 చల్లపల్లి కృష్ణమూర్తి 5.55 స్థానిక ప్రకటనలు 6.15 బాలవిహార్ 6.30 చిత్రతరంగిణి 7.15 పంట సీమలు 7.45 యువభారతి 9.15 ప్రసంగం9.30 సంగీతోత్సవం 10.35 జనగణమన.

[illegible]

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.45సంగీతామృతం 7.00 పదా పదదరజన్ : వీణ 7.45 చిత్రగానం 9.30 గోటు వాద్యం 10.30 గీతమంజరి.

సా:—12.00 మెల్లిపై 12.15 వాద్య సంగీతం 12.30 కె. ఎస్. మణిల 1.00 ఎ. కె. సాంబశివం 1.30 చిత్రగానం1.40 వాద్యగోష్ఠి.

మ:—5.30 సంగీత పాటం 5.45 మెల్లిపై 6.00 విరామ సంగీతం 6.15 సంగీతోత్సవం 6.30 చిత్రగానం 8.30 మెల్లిపై 8.45 అంజలి 9.30 సంగీతోత్సవం 12.00 జనగణమన.

లాటరీ టిక్కెట్లు

అదృష్టం, అదృష్టం, అదృష్టం.
తమిళనాడు26—12—70డ్రాలో జి.హెచ్. 953582టిక్కెట్టుకు రూ.10,000/- ప్రైజు. 25—6—70 ఎస్.కె.091929 టిక్కెట్టుకు రు10,000/— ప్రైజులు లభించినవి. రూపాయి డ్రాలో అదృష్టవంతులగుటకు ప్రయత్నించండి.అప్రధాన్య ప్రభుత్వ లాటరీ టిక్కెట్లు దొరుకును. తమిళనాడు బంపరు టిక్కెట్టుకు రు. 2/— ఆర్డరు పోస్టులో 0— 0.రిజిష్టరుపోస్టులో 1—30లు అదనం. K. V. L. నాగేశ్వరి, మోటుమ్మ వారి వీధి, తెనాలి—1.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ

దిగువ సీలేరు

హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

తేదీల పొడిగింపు

Proceedings No. SE/LSP/801/TSP/1998 M/70 Dt 4—12—70

హెచ్. టి. స్టీల్ ప్లేట్స్ (High tensile steel plates) విశాఖపట్నం పోర్టు యార్డునుండి సీలేరు ప్రాజెక్టులో ఉన్న పెన్‌స్టాకులు తయారుచేయు స్థలమునకు చేర్చుటకు గాను సంబంధించిన Proceedings No. SE/LSP/801/TSP/1998M/70 Dt. 4—12—70 జారీ చేసిన టెండరు నోటీసుకు ఈ క్రింది మార్పు చేయడమైనది.

(1) టెండరుసెడ్యూల్సు 20—1—71 వ తేదీ సాయంకాలము గం. 3—00లకు బదులు అందునట్లుగా సంస్కరించడమైనది.

(2) టెండరు సెడ్యూలు కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 18—1—71.

(3) టెండరు సెడ్యూల్సు విడుదలచేయు తేదీలు 28—12—70నుండి 20—1—71

(4) టెండరు తీసుకొనుటకు ఆఖరు తేదీ 21—1—71.

(5) టెండర్లు తెరువబడు తేదీ 21—1—71

పై టెండరు నోటీసుకు సంబంధించిన యితర షరతులలో మార్పులేదు.

సూపరింటెండింగు ఇంజనీయరు
డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిలు,
దిగువ సీలేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండరు నోటీసు

No. 3 cc/70—71 dated 21—12—1970

ఈ క్రింది పనికి సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేంద్రప్రభుత్వం లేక ఇతరరాష్ట్రాలకు సంబంధించిన నాగార్జునసాగర్ (ప్రాజెక్టుయొక్క రిజిస్ట్రర్డు (I, II & III) తరగతుల కాంట్రాక్టర్లనుండి తేది 21—1—1971 సా. 4 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్, నాగార్జునసాగర్ డామ్, విజయపురినార్త్, మిర్యాలగూడా తాలూకా, నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సా. 4—15 గంటలకు పైవారిచే తెరువబడును.

టెండరు సెడ్యూల్సు, ఇతర డాకుమెంట్లు, సెట్టు ఖరీదు రు 5—15లు చెల్లించి వారి ఆఫీసు నుండి ఆఫీసు పనిచేయు సమయములో తేదీ 11—1—1971 నుండి 20—1—1971 వరకు పొందవచ్చును.

వ. నెం.	పనిపేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ మొత్తం	కాల పరిమితి	కాంట్రాక్టు విధము
1.	నాగార్జునసాగర్ డామ్ యొక్క లెఫ్టు ఎర్తు డామ్ మీద సెల్ఫ్ రోడ్ ఏర్పాటు చేయుట.	రూ. 2500	2 నెలలు	ఎల్. ఎస్.

(సం) ఎం. గోపాలరావు
సూపరింటెండింగ్ ఇంజినీర్,
కన్‌స్ట్రక్షన్ సర్కిల్, ఎస్. ఎస్. డామ్.

తేది 21—12—1970.

FOOD CORPORATION OF INDIA

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు

10—2—2 ఎ. పి. గార్డెన్స్, హైదరాబాద్ - 4.

టెండరు నోటీసు

No. E. 25(54)70 Contr. /23, Dec '70

ఖమ్మం (ఖమ్మంజిల్లా), కాకినాడ (తూర్పు గోదావరిజిల్లా), ఆమదాలవలస (శ్రీకాకుళం జిల్లా) మరియు ఆ పరిసరములలో గల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి స్టోరేజి గిడ్డంగుల పద్ద ఆహార ధాన్యముల లోడింగ్, అన్‌లోడింగ్ మరియు రవాణా పనులు తేది 1—2—1971 లేక నిర్ణయింపబడు తరువాత తేదీ నుండి రెండు యేండ్ల వరకు చేయుటకై కంట్రాక్టర్లను నియమించుటకుగాను ది రీజనల్ మేనేజర్, ఫుడ

శాసనసభకు క్రైస్తవులకు స్థానం

శ్రీమతి నరోనా సూచన: 41 వ భారత క్రైస్తవ మహాసభ గుంటూరులో ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) గుంటూరు, డిసెంబర్ 29 :

పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల్లో క్రైస్తవులకు సముచితమైన ప్రాతినిధ్యం లభించడానికి సమైక్య ఆందోళన జరగాలని అఖిలభారత క్రైస్తవ 41 వ వార్షిక మహాసభ నిన్నిక్కడ అధ్యక్షురాలు శ్రీమతి ఫ్లోరెన్స్ డి. నరోనా పిలుపునిచ్చారు.

రాజకీయ, పరిపాలనా రంగాల్లో క్రైస్తవులు నిర్లక్ష్యం చేయబడుతున్నారని, సమాజంలో గణనీయమైన సంఖ్యలో వున్న ఈ వర్గాన్ని ప్రభుత్వం ఉపేక్షించడం శోచనీయమని శ్రీమతి నరోనా పేర్కొన్నారు.

41 వ భారత క్రైస్తవ మహాసభలు నిన్న సాయంత్రం ఖ్యాతి ఆంధ్ర క్రైస్తవ కళాశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. ఈ నెల 31 వ తేదీవరకు ఈ సభలు జరుగుతాయి. దేశంలో వివిధ ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రభుత్వంలో ఆప్పన సంఘం కార్యదర్శి డాక్టర్ పి. ప్రభుదాసు స్వాగతం చెప్పారు. రెవరెండ్ టి. జోసెఫ్ బైబిల్ పఠనం చేశారు. శ్రీ కె. జవ్వాదిపం ప్రార్థన చేశారు. క్రైస్తవ నాయకులు శ్రీ జి. ఎస్. రెడ్డి, శ్రీ స్టీఫెన్ మత్తయ్, ఆప్పన సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం. జార్జిథామస్ (ఎ. సి. కళాశాల ప్రిన్సిపల్) ఆంధ్రప్రాంత క్రైస్తవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పూదోట శఫురయ్య, శ్రీ పి. ప్రకాశరావు ప్రభృతులు వేదికపై ఆసీనులయ్యారు.

అధ్యక్షురాలు శ్రీమతి నరోనా తమ ప్రవచనం కొనసాగిస్తూ, వెనుకబడిన తరగతుల వారు, నిమ్న కులాల వారు ప్రభుత్వం వద్ద ఆందోళన జరిపి తమ కోర్కెలను సాధించుకుంటున్నారని, క్రైస్తవులు కూడా నిర్మాణయుతంగా తమ కోర్కెలు సాధించుకోవాలని అన్నారు.

జనసంఘం వంటి రాజకీయ పక్షాలు భారత క్రైస్తవులను అనుమానిస్తున్నాయిని, వారు హిందూ మత ప్రచారం చేస్తున్నప్పుడు తాము క్రైస్తవ మత ప్రచారం చేసే హక్కు వున్నదని శ్రీమతి నరోనా వక్కాణించారు. క్రైస్తవ మతం భారత దేశంలో ఇస్లాం, సిక్కు మతాల కంటే ప్రాచీనమైనదని ఆమె వివరించారు.

హిందూమతంలోని వెనుకబడిన తరగతులు నిమ్న కులాల వారు పొందుతున్న సౌకర్యాలు క్రైస్తవ మతంలోని ఈ కులాలు కూడా పొందాలని ఆమె అన్నారు. రాష్ట్ర శాసన సభలు, పురపాలక సంఘాలు, పంచాయితీలకు క్రైస్తవులను నామినేట్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వాలని శ్రీమతి నరోనా సూచించారు. క్రైస్తవులు మత మార్పిడులు చేస్తున్నారనే ఆరోపణలను ఆమె ఖండించారు. బలవంతంగా ఎవరినీ మత మార్పిడికి ప్రోత్సహించడం లేదని ఆమె అన్నారు. క్రైస్తవులు అన్ని వర్గాలకు చెందిన వారు సమైక్యమై తమ హక్కులు సాధించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సువార్త సభ ఏర్పాట్లు చేసిన ఆంధ్ర ప్రాంత భారత క్రైస్తవ సంఘానికి ఆప్పన సంఘానికి ఆమె కృతజ్ఞత తెల్పారు.

డాక్టర్ జార్జి థామస్ స్వాగతోపన్యాసం

ఆప్పన సంఘాధ్యక్షుడు డాక్టర్ ఎం. జార్జిథామస్ స్వాగతోపన్యాసం చేస్తూ, క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జాతీయ సమైక్యత మరియు దృష్టిలో పెట్టుకుని ఈ మహాసభ సముచితమైన మార్గాలను రూపొందించగలదని ఆశాభావం వెలిబుచ్చారు. పేద, బలహీన వర్గాల విద్యా, సాంఘిక, ఆర్థికాభివృద్ధికి, క్రైస్తవ నాయకులు, క్రైస్తవ సంస్థలు చేసిన సేవలను డాక్టర్ థామస్ ప్రస్తుతించారు. దేశంలో అల్ప సంఖ్యాక, బలహీన వర్గాల పరిస్థితి దుర్భరంగా వుందని ఆయన అన్నారు. 99 శాతం క్రైస్తవులు, సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వున్నవారు ఆర్థిక, సామాజిక రంగా వెనుకబడి వున్నారని ఆయన అన్నారు.

41 వ భారత క్రైస్తవ మహాసభ దేశానికి ముఖ్యంగా క్రైస్తవుల పురోభివృద్ధికి తగు ప్రాతిపదికలు వేయగలదని డాక్టర్ థామస్ ఆశాభావం వెలిబుచ్చారు.

భారత క్రైస్తవ సంఘం ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ పూదోట శఫురయ్య మాట్లాడుతూ క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన కార్యక్రమం రూపొందాలని అన్నారు.

ఆప్పన సంఘం కార్యదర్శి డాక్టర్ పి. ప్రభుదాసు వందన సమర్పణ చేశారు.

పశ్చిమాసియా శాంతి చర్చలు మళ్ళీ వాల్గొవాలని ఇజ్రేల్ నిర్ణయం

జెరుసలెం, డిసెంబరు 29 : సమితి ప్రత్యేక దూత గున్నార్ జారింగ్ అధ్వర్యంలో పశ్చిమాసియా సమస్య పై శాంతి సంభాషణలలో తిరిగి పాల్గొనడానికి ఇజ్రేల్ నిన్న నిర్ణయించిందని అధికార వర్గాలవారు తెలియజేశారు.

ఇజ్రేల్ మంత్రివర్గం నిన్న సాయంత్రం ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షా ఫలితాలు

వచ్చే వారంలో ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29: ఎస్.ఎస్.సి., హెచ్. ఎస్. సి., మల్టీ పర్పస్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు (నవంబరు వచ్చే వారంలో ప్రకటిస్తారని, అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ మూడు పరీక్షల ఫలితాలు ఏకకాలమందు ప్రకటించగలరని భావిస్తున్నారు.

1971 ఏప్రిల్‌లో రెగ్యులర్, ప్రయివేటు అభ్యర్థులకు పరీక్షలు జరుగుతాయి.

కంప్యూటర్ల రోదాంతో బాబ్యులేషన్ నిర్వహిస్తున్నారు. ఇంటర్నల్ ప్రధానోపాధ్యాయులకు,సీనియరు ఉపాధ్యాయులకు పనిభారం కుదుతుంది. వారు తమ కాలాన్ని బోధనకు వినియోగించవచ్చు. వేసవి సెలవులో పరీక్షపేపరు దిద్దే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం ఎస్. ఎస్. సి.,సికి గల రికార్డు పుస్తకాలను తీసివేసే ప్రతిపాదనమీద తీవ్రంగా పరిశీలిస్తున్నారు. ఈ రికార్డు పుస్తకం అవసరం అంతగా గోచరించడం లేదు.

సంస్థా కాంగ్రెసుతో పి. ఎస్. పి. సహకరించదు

శ్రీ నిజలింగప్ప లేఖకు గోరే జవాబు

పూనా, డిసెంబరు 29 : దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో సంస్థా కాంగ్రెస్‌తో తమ పార్టీ సహకరించడానికి సాధ్యం కాదని సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. గోరే తెలియజేశారు.

శ్రీ నిజలింగప్ప వ్రాసిన లేఖకు శ్రీ గోరే సమాధానంగా ఒక ఉత్తరం వ్రాస్తూ ఇలా పేర్కొన్నారు : రెండు రాష్ట్రాలలో — యు. పి., బీహార్‌లలో—స్వతంత్ర, జనసంఘం డి. కె. డి. లతో యిదివరకే పొత్తు పెట్టుకుని సంస్థా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది. తన పొత్తు మిత్రమ ప్రభుత్వాల వరకు వచ్చింది. పి. ఎస్. పి. ఆశయం భారతదేశం లౌకిక, ప్రజాస్వామ్య, సామ్యవాద సిద్ధాంతాలను అచరించాలని ఇలాంటి పార్టీ మీతో సహకరించడం ఎలా సాధ్యమో నాకు తెలియడం లేదు.

మీ ఆశయాల నిర్వచనం నుంచి సామ్యవాదం పదాన్ని విడనాడడం మంచిదని మీరు భావించిన కారణంగా స్వతంత్ర, జనసంఘం వంటి పార్టీలతో సహకరించడం మీ పార్టీకి సాధ్యపడినట్లుగా కనిపిస్తోంది. మీ లేఖలో పేర్కొన్నట్లు దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతున్నట్లు వ్యక్తిగతంగా నాకు తోచడం లేదు.

శ్రీ గోరేకు శ్రీ నిజలింగప్ప లేఖ వ్రాస్తూ, రాజకీయ, ఆర్థిక సమస్యలపై మన ఉభయ పార్టీల ప్రాథమిక విధానం ఒకటే అన్నారు. మన విదేశాంగ విధానం స్వతంత్రాన్ని పెంపొందిస్తున్నదనీ, అధికంగా రష్యా పై మొగ్గుతున్నదనీ పేర్కొన్నారు. ఈ పరిస్థితులలో నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యల విషయంలో పి. ఎస్. పి. సహకారాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు.

భద్రాచలంలో ముక్కోటి ఉత్సవాలు

ఇలంగారాల ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29 : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానములో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిన్నటి నుండి ప్రారంభమైనవి. నిన్నటి నుండి దశావతార అలంకారాలు ఆరురోజులు. శ్రీ తంగిరాల జగన్నాథశాస్త్రిగారి రామాయణ ప్రవచనం ప్రతి రోజూ ఉంటుంది. శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రి వంటి పండిత హరికథా భాగవతారులు హరికథా ప్రవచనాలు చేస్తారు. జనవరి 9వ తేదీ వైకుంఠ ద్వారం వద్ద స్వామి దర్శనం ఏర్పాటయింది. ఆనాడు ఉదయం గరుడ వాహనంపై ఉదయం 5 గంటలనుండి 6 గంటల వరకు శ్రీరామచంద్రస్వామివారు పలకలో సీతా అమ్మవారు, హనుమంత వాహనంపై శ్రీ లక్ష్మణస్వామివారు, దర్శనం ఇస్తారు.

నాదస్వర కచేరీలు, నాటకాలు, సంగీత కచ్చేరీలు, పండిత ప్రవచనాలచే ఉత్సవాలు కూడా ఏర్పాటయినాయి.

—:o:—

గ్రామాలలో పాయిఖానాల నిర్మాణం

పంచాయితీలకు గ్రాంట్లు ఇచ్చే విషయం పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29 : పాయిఖానా దొడ్ల నిర్మాణానికి, స్థల సేకరణకు అయ్యే భారపు గ్రాంట్ల రూపంలో మంజూరు చేయడం ద్వారా వారిని పబ్లిక్ పాయిఖానా దొడ్లను ఏర్పాటు చేయడాని గ్రామ పంచాయితీకు సీరు కట్టించే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వం పరిశీలనలో వున్నది.

గ్రామ పంచాయితీలు 6621 పబ్లిక్ పాయిఖానా దొడ్లను ఏర్పాటుచేసి వున్నాయి. ఇది కాక 375 గ్రామ పంచాయితీలలో ప్రయివేట్ పాయిఖానా దొడ్లను బాగుచేసే పథకం అమలులో వున్నది. రాష్ట్రంలోని 1532 గ్రామ పంచాయితీలలో ప్రయివేటు పాయిఖానాల సంఖ్య చాలా తక్కువ.

—:o:—

రామచంద్రపురంలో ఆసుపత్రి భవనం

పార్వతీపురం, డిసెంబరు 29: పార్వతీపురం పంచాయితీ సమితిలోని రామచంద్రపురంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి విద్యుత్ శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు శంకుస్థాపన చేశారు. శ్రీ వెంకటకోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ప్రభావ రుద్రరాజ ఎం.ఎల్.ఎ, చందన సూర్యనారాయణ, తామాడసూర్యనారాయణ,ఎస్.తిరుపతిరాజులు ప్రసంగించారు.

కొత్త కాంగ్రెసు పొత్తు పి. ఎస్. పి. తో మాత్రమే

డి. పి. మిశ్రా ప్రకటన: లోక్‌సభకు 300 స్థానాలలో తమపార్టీ గెలవగలదట

జబల్‌పూర్, డిసెంబరు 29.

ప్రజాసోషలిస్టుపార్టీతో తప్ప మరెపార్టీతోను తమ పార్టీ ఎన్నికల పొత్తు పెట్టుకోబోదనీ కొత్త కాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. కోశాధికారి శ్రీ డి. పి. మిశ్రా నిన్న ఇక్కడ చెప్పారు.

ధనికులు, పేదల మధ్య వ్యత్యాసం అధికం అవుతున్నదన్న సమస్యపై తమ పార్టీ పోటీ చేస్తుందనీ, దీనివల్ల తమ పార్టీ 300 స్థానాల వరకు గెలిచే అవకాశాలు ఉన్నాయనీ శ్రీ మిశ్రా అన్నారు. ఒక్క మధ్యప్రదేశ్‌లోనే తమ పార్టీ 30 స్థానాలను గెలువ గలదన్నారు.

ఇతర పార్టీలకు గల అవకాశాలపై వ్యాఖ్యానిస్తూ, సంస్థా కాంగ్రెసు, ఎస్. ఎస్. పి.లు బాగా దెబ్బతినవచ్చుననీ, స్వతంత్ర పార్టీతో సంస్థా కాంగ్రెస్ ఎన్నికల సర్దుబాట్లు చేసికొనడం సులభం కావచ్చునని, కాని జనసంఘం తన ప్రయోజనాలపై ఎక్కువ పట్టు పట్టగలదని అన్నారు.

లోక్‌సభతో పాటు పశ్చిమ బెంగాల్ శాసన సభకు ఎన్నికలు జరగడం కొత్త కాంగ్రెస్‌కు అనుకూలం కాగలదన్నారు.

మధ్యంతర ఎన్నికలకు ఎస్. ఎం. జోషీ మద్దతు

పూనా : మధ్యంతర ఎన్నికలు జరపాలన్న ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి నిర్ణయానికి నిన్న అనుకొనని వర్షం నుంచి మద్దతు లభించింది.

లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతికి సిఫార్సు చేసే హక్కు ప్రజాస్వామ్య సంప్రదాయాల ప్రకారం తమకు ఉన్నదని ప్రధాని చెప్పవచ్చునని ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ ఎస్.ఎం. జోషీ అన్నారు. గత రెండు నెలలుగా శ్రీమతి గాంధి తీసికొంటున్న చర్యలు ఆమె మధ్యంతర ఎన్నికల అభిప్రాయాన్ని సూచిస్తున్నవనీ, ఇందుకు ఉదాహరణ మహాజన్ కమీషన్ నివేదికను పార్లమెంటుకు నివేదించడం అన్నారు.

యు. పి., బీహార్‌లలో కొత్త కాంగ్రెస్‌కు కలిగిన ఆధిక్యాలు కూడా శ్రీమతి గాంధి నిర్ణయానికి కారణాలనీ, యీ రాష్ట్రాలలో దళ్ ప్రభుత్వాలు పటిష్ఠం కాకముందే ఎన్నికలు జరపాలని ఆమె భావించారనీ శ్రీ జోషీ అన్నారు.

రాజకీయ వాయకురాలిగా శ్రీమతి గాంధి తమ రాజకీయపు ఎత్తులు ఎత్తగలరనీ,ఇప్పుడు ఆమెను వోడించి, తాము గెలుపొందడానికి ప్రతిపక్షాలు వ్యూహం కనిపెట్టి, పని చేయాలనీ అన్నారు.

—:o:—

మంత్రి శ్రీ తోటరామస్వామి

హైదరాబాదు, డిసెంబరు 29 : పంచాయితీ శాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి జనవరి 8వ తేదీన ఉదయం 8 గంటలకు కడిటం చేరుకుని వెళ్లి విశాఖపట్నం చేరతారు. మరునాడు శృంగవరపుకోట, విజయనగరం, భీమునిపట్నం వెడతారు. 10వ తేదీన భోగాపురం, విశాఖపట్నం వెళ్లి, మరునాడు తిరుగుప్రయాణమై చేరతారు.

భారత ప్రభుత్వము
నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ
బైరాసియూల్ హైడ్రో యెలక్ట్రిక్ ప్రాజెక్ట్, హిమాచల్ ప్రదేశ్.

బైరాసియూల్ హైడ్రో యెలక్ట్రిక్ ప్రాజెక్టునకు సంబంధించిన బ్యాబ్జు, మరియు నిర్మిష్టస్ట్ నిర్మాణం తాలూకు టెండర్లు, అకౌంట్స్ ఆఫీసర్, సెంట్రల్ సర్కిల్ ఇండస్ట్రియల్ కమీషన్, నెక్ట్ బ్లాక్ నెం. 1 రామకృష్ణాపురం, న్యూఢిల్లీ—22, వారి ఆఫీసునందు అందుకొనబడునని, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, సివిల్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 2 వారిచే ప్రకటింపబడినది. టెండర్లు అందుకొనుటకు నిర్ణయించిన ఆఖరు తేదీ అవగా — తేదీ 6 జనవరి 1971 సా. 5 గంటలవరకు లేక ఆ దినం శలవు దినమైనా ప్రకటింపబడిన మరునటి దినము అందుకొనబడును" —అను అంశములందు ఎట్టి మార్పులులేవు. మరునటి పని దినమున ఉ. 11 గంటలకు బహిరంగముగా టెండర్లు తెరువబడును. davp 580[159]/70

ఇప్పుడిక
క్లోరోమెథేన్లు
మెథైల్ క్లోరైడ్
మెథిలీన్ క్లోరైడ్
క్లోరోఫామ్
కార్బన్‌టెట్రాక్లోరైడ్
MCIC
మెట్టూర్ కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
మెట్టూర్ డామ్-2, సేలం జిల్లా, తమిళనాడు
Criterion MCIC 2426 TE

Simpson's
Light Engineering Specialities
comprising wheeled conveyors, material handling equipment, garage and workshop equipment.
Simpson & Co Ltd
Registered Office: 203/203, Mount Road, Madras-2.
PLANT II, SEMBIAM, MADRAS-11
Branches: Bangalore, Ootacamund, Secunderabad, Tiruchirapalli.
GARAGE EQUIPMENT
MATERIAL HANDLING EQUIPMENT
WHEELED CONVEYORS
Authorised dealers for Guntur and Nellore districts
M/S. Maganti Motors,
Post Box No 30 Guntur 3

ఎస్. ఎస్. పి. నాయకత్వంపై తీవ్ర విమర్శ: పార్టీ జాతీయ మహాసభలో

పూనా డిసెంబర్ 29.

సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ మహాసభలో కార్యదర్శి నివేదికపై నిన్న జరిగిన చర్చలో పలువురు పార్టీ ప్రతినిధులు నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

ప్రధాన సమస్యలకు సంబంధించి ఫలితాలను సాధించడంలోను, పార్టీ ప్రతిష్ఠను పెంచడంలోను నాయకత్వం విఫలమైందని కొందరు సభ్యులు చెప్పారు.

పార్టీ జాతీయ సంఘాన్ని రద్దుచేసి ప్రతి రాష్ట్రం నుంచి సమాన ప్రాతినిధ్యంతో జాతీయ మండలిని ఏర్పాటు చేయాలని, యీ అధికార వికేంద్రీకరణ వల్ల పార్టీపోషణను విధానానికి విశాల ప్రాతిపదిక ఏర్పడగలదనీ ఒక సభ్యుడు సూచించారు.

పార్టీ చాలా క్లిష్ట స్థితిలో ఉన్నదనీ, పార్టీ పోషణను దృక్పథాన్నే ప్రశ్నిస్తున్నారనీ, మరో సభ్యుడు అన్నాడు.

స్వర్గీయ డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా యుద్ధిన ఇందిరా హటావో (ఇందిరా గాంధిని తొలగించాలి) అనే నినాదం స్థానే ఇందిరా హటావో (ఇందిరా గాంధిని వోడించాలి) అనే కొత్త నినాదాన్ని శ్రీ రాజనారాయణ లుచ్చారు.

ఎన్నికలకు సంబంధించి పార్టీ ఉద్యమంపై కార్యదర్శి నివేదికలో ఏమీ లేదని శ్రీ కడిల్‌దేవ్ (బీహార్) అన్నారు.

పార్టీ విధానాన్ని,అభిప్రాయాలను ప్రజలకు తెలియజేయడానికి ఒక పత్రిక అవసరమని శ్రీ రాజనారాయణ, శ్రీ కడిల్‌దేవ్ కూడా చెప్పారు. దేశంలో కొత్త కాంగ్రెస్ తన ప్రచారాన్ని ప్రారంభించడానికి ముందే వార్తాపత్రికను ప్రారంభించాలన్నారు.

పార్టీకి అధ్యక్షుడు అనవసరమనీ, ప్రధాన కార్యదర్శి ఒక్కరు చాలనీ శ్రీ సదాశివబాగేల్కర్ చెప్పారు.

మైసూరు అసెంబ్లీకి ఎన్నికలు: సంస్థా కాంగ్రెసులో వ్యతిరేకత

బెంగుళూరు, డిసెంబరు 29 : మహారాష్ట్రతో సరిహద్దు లగాదా, తమిళనాడుతో కావేరి జలాల వివాదం తమ రాష్ట్రానికి కలవని, ఈ రెండు చిక్కులను దృష్టిలో పెట్టుకుని తమ పార్టీ మధ్యంతర ఎన్నికలలో కేంద్రంపై పోరాడ గలదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ హౌస్‌లో జరిగిన పి. పి. సి. సమావేశంలో చెప్పారు.

పార్టీ ప్రయోజనాలకంటే కర్నాటక ప్రయోజనాలకు తాము ఎక్కువ ప్రాధాన్యమిస్తామని ఆయన చెప్పారు.

లోక్‌సభతో పాటుగా మైసూరు శాసన సభకు కూడా ఎన్నికలు జరుపడానికి పి. పి. సి. లోని మెజారిటీ సభ్యులు వ్యతిరేకించారు.

సంస్థా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశంలో పాల్గొనడానికి శ్రీ పాటిల్ ఢిల్లీ వెడుతున్నారు.

కేంద్రంలో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ వచ్చే అవకాశం లేనందున మధ్యంతర ఎన్నికల ఫలితాలపై ఇప్పుడే ఏమీ చెప్పలేమని ముఖ్యమంత్రి అన్నారు.

కొత్త లోక్‌సభ మహాజన్ కమిషన్ నివేదికను ఆమోదించ గలదని ఆశిస్తూ పి. పి. సి. నిన్న తీర్మానించింది. (వ్య. వి)

ప్రధాని నిరసనవల్ల ఎస్. ఎం. జోషికి 1 రూ. ఆదాయం

పూనా, డిసెంబరు 29 : లోక్‌సభను రద్దుచేసి కొత్తగా ఎన్నికలు జరపాలని రాష్ట్రపతికి సలహా ఇవ్వాలని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన నిర్ణయం వల్ల ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషికి బహుశ ఒక రూపాయి ఆదాయం లభించింది.

యు. పి., బీహార్‌లలో మారిన పరిస్థితుల దృష్ట్యా శ్రీమతి గాంధి ఎన్నికలను కోరరని శ్రీ జోషితో ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెస్ వాదిస్తుండగా, ఆ విషయంపై తాము 1:10 నిష్పత్తిలో పందానికి సిద్ధమే అని శ్రీ జోషి చెప్పారు.

మధ్యంతర ఎన్నికలను ప్రధాని కోరకపోతే తాము శ్రీ ఫెర్నాండెస్‌కు రు.10 యివ్వగలమనీ, కాని శ్రీమతి గాంధి ఎన్నికలు కోరితే తమకు శ్రీ ఫెర్నాండెస్ రూపాయి ఇవ్వాలనీ శ్రీ జోషి అన్నారు.

మరి శ్రీ ఫెర్నాండెస్ రూపాయి ఇచ్చారో, లేదో తెలియదు.

టివియస్‌వారి బాడీనిర్మాణపు సంస్థ వారి నైపుణ్యపు లాభాలను కలిగించి- సరసమైన ధరలకు మంచి బాడీలను నిర్మిస్తారు- మీకు



తివియస్‌లో మేము సంవత్సరానికి 1000 బండ్లకు బాడీలను నిర్మిస్తాము. మా 45 సంవత్సరముల కల్పనాహస్తకళపైన బాడీ నిర్మాణపు అనుభవంలో బాడాబాడుల అవసరాలను అనుగుణంగా బాడీలను నిర్మించడంలో నైపుణ్యాన్ని సంపాదించాము. మా పరిశోధన అనుభవమువలన అతి పొదుపుగా పనిచేసే విధానమును నేర్చుకోగలిగాము.

తివియస్‌లో మేము ఉపయోగించే వస్తుసామగ్రి, మనికి జాగరూకత వహిస్తాము కర్ర వంగిపోకుండా ఉక్కు పెట్టి బాగా నిరాటంకపడిన కర్రనే ఉపయోగిస్తాము. తుప్పు నిరోధకమైన సుందరమైన ఉక్కు రేకులను మేమే పాస్పేటు చేస్తాము. ప్రతి బండీకూడా ఇచ్చేముందు బలిష్టతకు మన్నికకు పరీక్షలు పెడతాము. ప్రత్యేక అవసరాలకు బాడీలను నిర్మిస్తాము. ప్రత్యేక అవసరాలకు బాడీలను నిర్మిస్తాం— డిజైనులను ఎప్పటికప్పుడు మార్చుటకు నిర్మాణ సమస్యలను పరిశోధిస్తూంటుంది.

తివియస్ బండ్ల బాడీలు తేలికగా వుండి బండనడపడానికి తక్కువ తగిలిస్తాయి. దిట్టంగావుండి కర్బాన్ కార్బోర్డ్ మీద పాటులను కదుపులను తట్టుకొనేట్టు వుంటాయి ఎళ్లకొద్దీ బాగా మన్నుతాయి.

తివియస్‌ను మీరు విశ్వసించవచ్చు

భారతదేశపు బాడీ నిర్మాణ సంస్థలలో పెద్ద

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మదురై

(తివియస్ కంపెనీలకు చెందిన అంగసంస్థ)







మారు తివియస్‌ను విశ్వసించగలరు

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. పుష్య శుద్ధ విదియ: 1970 సం. డిసెంబరు 30 బుధవారం బుధ: శు.విదియ: వ. 11.2 , ఉత్తరాషాఢ: వ. 1.37 వర్జ్యం. సా. 5.18 మొదలు 6.46 వరకు.

1970 సం. డిసెంబరు 31 గురువారం గురు. తదియ వ. 8.49, చవితి తె. 6.13 శ్రవణ వ. 11.43, వర్జ్యం : వ. 3.24 మొదలు 4.52 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు సెల్లన్
(మహాభారతము

శ్రీసాధారణనామ సం. పుష్య శుద్ధ విదియ : బుధవారం

ఆసియా భద్రత : రష్యా తొందర

—:o:—

ఆసియా భద్రతను గురించి నిరుడు ప్రపంచ కమ్యూనిస్టు మహాసభలు జరిగినప్పుడు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్ కొన్ని ప్రతిపాదనలు చేశారు. వానిని ఆసియా సమిష్టి భద్రతా ప్రతిపాదనలు అని అన్నారు. వానిలో "భద్రత" అన్న మాట ఉండటం చేత దానికి సైనిక వ్యవహారాలతో సంబంధం ఏమన్నా ఉన్నదేమో అని ఎవరన్నా అనుమానపడితారని, రష్యా నాయకులు, వారి తరపున మంగోలియా నాయకులు ఆ భద్రతలో అటువంటిది ఏమీ లేదని, అది అంతా కూడా ఆర్థిక అభివృద్ధి మొదలైన వ్యవహారాలకు, ఆ పథకంలో చేరే రాజ్యాల సమిష్టి పరిస్థితికి మాత్రమే సంబంధించి ఉంటుందని చెబుతూ వచ్చారు. కాని ఏ కారణం చేతనో, ఆ ప్రతిపాదనలకు ప్రశక్తి రాలేదు. ఆసియాలో అట్టే రాజ్యాలకు ఈ రకమైన సమిష్టి భద్రత నచ్చినట్లు కన్పించలేదు. పైగా రష్యా ఆ విషయమై అట్టే ఎవరినీ తొందర చేసినట్టు కూడా కన్పించదు. కాబట్టి దాని గురించిన ఆలోచనలు ప్రజల మనస్సులో బాగా ఎక్కి లేదు.

ఇప్పుడు తిరిగి రష్యా ఈ ప్రతిపాదనలను గురించి ప్రస్తావన మొదలు పెట్టింది. మాస్కో రేడియో చేస్తున్న చైనా భాషా ప్రసారాలలో ఆ ప్రతిపాదనల ప్రశక్తి వస్తున్నదని, ఆ ప్రతిపాదనలకు మద్దతు ఇవ్వవలసిందిగా చైనాను అభ్యర్థిస్తున్నట్లు ఇప్పుడు చెప్పబడుతున్నది.

ఆదిలో ఈ ప్రతిపాదనలు వచ్చినప్పుడు చైనా ఆ ప్రతిపాదనలను నిశితంగా విమర్శించి ఉంది. చైనా మీద వ్యతిరేకంగా రష్యా ఎన్నుతున్న ఎన్నుగడలలో ఇది ఇంకొకటి అని చైనా విమర్శించింది. అది సరైన అభిప్రాయం కాదని, అది దురభిప్రాయమని, చైనా నాయకులు ఆ ప్రతిపాదనలను గురించి ఆరోపణలు సృష్టిస్తున్నారని రష్యా వాదిస్తున్నది. ఏమైతేనేమి, రష్యా వారి ఆ ప్రతిపాదనలను చైనా అంగీకరించడంలేదు. అంగీకరించే స్థితిలో ఉన్నదని కూడా అనడానికి వీలు కల్పించడంలేదు.

ఇట్లా అని అనడానికి ఆటే వల్ల పాకిస్తాన్ లో బంగ్లాదేశ్ అల్లర్ల వ్యవహారం సందర్భంలో చైనా చేసి ఉన్న విమర్శ ఒక కారణంగా కన్పిస్తున్నది. రష్యా అనుసరించేవన్నీ చైనాకు గల అభిప్రాయాలు ఆ విమర్శలో ఇంకోసారి వ్యక్తం చేయబడినాయి. కాబట్టి రష్యా ఈ అభ్యర్థనవలన ఇప్పుడు చైనాలో ఏమో మార్పు వస్తుందని అనుకోవలసిన అవసరం కన్పించడం లేదు.

తూర్పు ఐరోపాలో రష్యా అనుసరిస్తున్న ఆర్థిక నీతినిబట్టి, రష్యా చేసే ఎటువంటి ప్రతిపాదనలైనా సమ్యూనిస్టులే కాదు. ఎవరైనా శంకలతో చూస్తారే కాని, ఇంకో రకంగా చూడరు. రష్యా ఎమి చేసినా, తనబలం, తన ప్రాబల్యం అధికం కావడం కోసమే చూసుకొంటున్నది కాని, అనగా తన జాతీయ స్వప్రయోజనాన్నే చూచుకొంటున్నది గాని, అవతలి రాజ్యాల ప్రయోజనాల సంగతి చూస్తున్న జాడ కన్పించదు. ఆసియాలో రష్యా రాజనీతి పద్ధతి ఈ విధంగానే ప్రదర్శితం అవుతున్నది. ఇప్పుడు ఆసియాలో జపాన్ బలపడుతూ, బలవత్తరమైన రాజ్యంగా రూపు చెందుతున్న కారణాల చేత, ఈ పద్ధతా సూత్రాన్ని ఆ దేశానికి ఎదురుగా నిలపాలని చూస్తున్నట్లు కనిపిస్తున్నది. జపానుతో తనకు ఉన్న అభిప్రాయభేదాలను ఆసియా అంతటికి ముందుకు సాగితీయకుండా రష్యా చేస్తున్న ప్రయత్నం అని గాక, దానిని ఇంకా ఏమని అంటాము? జపాన్ ఇప్పుడు ప్రజాస్వామ్య రాజ్యం; ప్రజాస్వామ్య పద్ధతులలో అఖండమైన అభివృద్ధిని సాధించింది. ఆసియా దేశాల అభివృద్ధికి అగణితమైన సహాయాన్ని చేస్తున్నది. ఇన్ని మార్పులు జపానులో వచ్చాయి అక్కడి ఇప్పటి పరిస్థితి లేదు ఆసియా పరిస్థితులలో రష్యా ఈ పద్ధతి ఏదో కాస్త జపానుకు వత్తిరేకంగా ఎతుతున్నట్లు తోపించేస్తున్నదంటే అర్థం ఏమిటి? ఏ ఆసియా దేశం ఆ పద్ధతిని హర్షిస్తుంది? సైనికంగా జపాన్ తిలపత్తేస్తోందంటే, చైనా అట్లా తిలపత్తేయలేదా? రష్యా సంగతి ఏమిటి? కాబట్టి ఈ రకం వాటాలు నిరర్థకాలు, కేవలం ఆ సమిష్టి భద్రతా పథకాల సంగతులు అసియా దేశాలకు గుర్తించడం లేదు. చైనాకు రుచించక పోవడంలో కూడా ఆశ్చర్యం లేదు.

దేశరక్షణకు మరింత కలుగనున్న పరిపుష్టి

ఇజ్రేల్ వాంఛిస్తున్నట్టు విదేశాంగ మంత్రి అబ్బాఎబన్ ప్రకటన

జెరూసలెం, డిసెంబరు 29 : పశ్చిమాసియాపై సమిత్రత్యేకదూతగున్నార్ జారింగ్ శాంతి చర్చల ద్వారా దేశ రక్షణకు అనువైన సరిహద్దులను రూపొందించుకోవాలని ఇజ్రేల్ వాంఛిస్తున్నదని విదేశాంగమంత్రి అబ్బాఎబన్ అన్నారు. 1967 జూన్ 4 వ తేదీ ముందు నాటి స్థావరాలకు ఇజ్రేల్ ఉపసంహరించుకొనబోదని ఆయన నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

అరబ్‌లు నిజమైన శాంతి చర్చలకు దిగే దోరణిలో వున్నట్టు ప్రస్తుతం సూచన లేవీలేవు కాని, ఇప్పుడు జరుగుతున్న కృషి గణనీయమైనదని, దీనిని విడిచిపెట్టరాదని శ్రీ ఎబన్ అన్నారు.

జారింగ్ శాంతి చర్చలలో మళ్లీ పాల్గొనాలన్న తమ ప్రభుత్వం నిర్ణయం, శాంతి సాధనకు తమ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదన్న విషయాన్ని ఋజువు చేస్తున్నదని ఆయన చెప్పారు.

ఇజ్రేల్ ఇప్పుడు వాస్తవమైన శాంతి సాధన వల్ల ఆరబ్‌లకు గరిష్ఠ ప్రయోజనం కలిగిస్తుంది. శాంతి చర్చల సమయంలో శాంతి అవకాశాలకు దెబ్బ కలుగకుండా సాధించిన విజయాల ఫలితాలను పరిరక్షించుకోడానికి కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.

అరబ్ ప్రతినిధి ప్రకటన

కైరో, డిసెంబరు 29 : పశ్చిమాసియా శాంతి చర్చలలో మళ్లీ పాల్గొనాలన్న ఇజ్రేల్ నిర్ణయం వల్ల ఆరబ్ రిపబ్లిక్ హర్షం తెలిపింది కాని, ఇది నాటకం కాకూడదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

సమిత శాంతిదూత గున్నార్ జారింగ్ ఆధ్వర్యంలో జరిగే చర్చలు శాంతి సాధనకు నిర్దిష్టమైన చర్యలకు దారితీయాలనిఅధికార ప్రతినిధి యూనిర్ హాఫిజ అన్నారు.

ఇజ్రేల్ కృషి చిత్తశుద్ధితో కూడుకున్నదని యుద్ధ విరమణ శాశ్వతం ప్రాతిపదికపై కొనసాగించేందుకు నాటకం ఆడడం లేదని ఆశిద్దాం అని ఆయన అన్నారు.

ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ ఒక ప్రకటన చేస్తూ శాంతి చర్చలలో మళ్లీ పాల్గొనడానికి ఇజ్రేల్ చేసుకున్న నిర్ణయం భద్రతా మండలికి గున్నార్ జారింగ్‌సమర్పించనున్న నివేదిక తమకు అనుకూలంగావుండేట్టు చేసుకొనడానికి ఉద్దేశించినదని అన్నారు. తాము దోషులం కాదని చెప్పుకోడానికి, ఫిబ్రవరి 5 తో ముగియనున్న యుద్ధ విరమణను పొడిగింప చేయడానికి ఇది ఉద్దేశింపబడిందని, ఇలాంటి ప్రయత్నాలు సఫలం కావడానికి అరబ్ రిపబ్లిక్ అనుమతించబోదని ఆయన అన్నారు.

1967 నవంబరులో భద్రత మండలి చేసిన తీర్మానం అమలుకు అవతలి పక్షం చిత్తశుద్ధితో కృషిచేస్తే, అదే దృష్టిలో తమ కృషి కూడా కొనసాగించగలమని ఆయన ప్రకటించారు.

పశ్చిమాసియా శాంతి చర్చల పునరుద్ధరణకు జారింగ్ వచ్చేవారాంతానికి న్యూయార్క్ రాగలరని భావించబడుతోంది.

ప్రస్తుతం మాస్కోలో స్వీడిష్ రాయబారిగా వున్న శ్రీ జారింగ్ సకాలంలో న్యూయార్క్ తిరిగి రాగలరని సమితిప్రతినిధి ఒకరు ధృవపరచారు.

శాంతి చర్చలలో మళ్లీ పాల్గొనాలన్న ఇజ్రేల్ నిర్ణయం వల్ల అమెరికా అధ్యక్షుడు నిక్సన్ కూడా హర్షం తెలిపారు.

హైదరాబాద్‌లో ఆటోరిక్షా-డ్రైవర్ల ధీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29 : రాష్ట్ర శాసన సభ భవనం ఎదురుగా నిన్న ఆటోరిక్షా, మిటిలరీ ట్రక్కు ఢీకొన్నాయి.

ఆటోరిక్షా డ్రైవరుకు దురదృష్టవశాత్తు గాయాలయినాయని ఉస్మానియా ఆసుపత్రిలో అవుటు పేషంటుగా చికిత్స చేశారని పోలీసు సమాచారం సమసరించి తెలుస్తున్నది. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహాజన్ సంఘ సిఫార్సుల అమలుకు బిలు ప్రవేశపెట్టాలి

కేంద్ర ప్రభుత్వానికి మైసూరు శాసనమండలి అత్యవసర సమావేశం విజ్ఞప్తి

బెంగుళూరు,డిశంబరు 29: మైసూరు—మహారాష్ట్ర—కేరళ సరిహద్దు వాదాల పై మహాజన్ సంఘం నివేదికను ఒక బిల్లురూపంలో ప్రవేశపెట్టి, పార్లమెంటు ఆమోదం పొందవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తూ ప్రవేశపెట్టబడిన ఒక అధికార తీర్మానాన్ని మైసూరు శాసన మండలి అత్యవసర సమావేశం నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

శాసన సభ యిలాంటి తీర్మానాన్ని శని వారంనాడు ఆమోదించింది.

తీర్మానం ఆమోదించబడిన అనంతరం సభాధ్యక్షుడు శ్రీ జి. విఠల్లికెరి శాసన మండలిని సమావేశాన్ని వాయిదా వేశారు అత్యవసర సమావేశం నాలుగు రోజులపాటు కొనసాగింది.

ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే శనివారంనాడు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

సరిహద్దు వివాదాల విషయంలో ఎలాంటి నిర్ణయం చేయడానికైనా పార్యభవుమాధికారం పార్లమెంటుకు కలదని గుర్తిస్తూ, మహాజన్ సంఘం సిఫార్సులను పూర్తిగా అమలు చేయాలని ఈ తీర్మానం అర్థించింది.

పార్లమెంటుపట్ల విశ్వాసం ఉంచి, ఆందోళనలకు పాల్పడేధోరణిని ప్రదర్శించ వలసిందని రాష్ట్రప్రజలకు, ప్రత్యేకించి యువజనులకు తీర్మానం విజ్ఞప్తి చేసింది.

కందుకూరులో పొగాకు రైతుల సదస్సు

గుంటూరు, డిసెంబరు 29 : ఒంగోలు, నెల్లూరు జిల్లాల పొగాకు రైతుల సమావేశం కందుకూరులో డిసెంబరు 30 న జరుగుతుంది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రారంభోత్సవంగావిస్తారు. రేపు ఉదయం పర్చూరు ఎక్కువ్రెస్సులో వస్తారు. బహిరంగ సభలోను, న్యాయవాదుల సంఘంలోను, విద్యార్థుల సంఘంలోను ప్రసంగిస్తారు.

లోక్‌సభ రద్దుకు పి. ఎస్. పి జాతీయ కార్యవర్గం హర్షం

శ్రీనగర్‌వాడి, డిశంబరు 29: లోక్‌సభరద్దు వల్ల ప్రజాస్వామిక పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న హర్షం వ్యక్తం చేస్తూ రాజకీయపక్షాలు తమ సాంఘిక విధానాలు, దృక్పథాలను ఒకటర్ల ముందు ఉంచి, వారి ఆమోదం కోరడానికి అవకాశం కలిగించినది పేర్కొన్నది.

అయితే లోక్‌సభ రద్దు అవడంతో మంత్రి మండలి కూడా రద్దు కావాలని, ఆపద్ధర్మ ప్రభుత్వం మాత్రమే వుండాలని ఈ కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం వివరించింది.

ఉత్తమ ప్రజాస్వామ్య సంప్రదాయ పరిరక్షణ దృష్ట్యా రాష్ట్రపతి ప్రధాని సలహాపై సభను రద్దు చేయడానికి ముందు అన్ని పార్టీల నాయకులను సంప్రతించి వుండవలసిందని ఈ తీర్మానం అభిప్రాయ పడింది.

కొత్త కాంగ్రెసుతో సహకారం విషయమై చర్చలు జరుపుతున్న పి. ఎస్. పి. నాయకులతో కూడిన పద్దతు వ్యక్తపరచడం, ప్రభుత్వం రాజీనామా చేసి వుండవలసిందని కార్యవర్గం స్పష్టంగా పేర్కొనడం, కొందరు అగ్ర నాయకుల వ్యతిరేక వైఖరిని ప్రస్తుటం చేస్తున్నది.

ఇదిలా వుండగా జాతీయ కార్యవర్గం పార్టీ ఎన్నికల ప్రణాళికను తాచే ఖరారు చేయాలని, జాతీయ మహాసభ ముందు వుంచరాదని నిర్ణయించింది.

పార్టీ ఎన్నికల విధానం సహా రాజకీయ పరిస్థితిపై తీర్మానం చేయడం పార్టీ మహాసభ ప్రధాన కార్యక్రమం. పార్టీ కొత్త అధ్యక్షుని ఎన్నిక డిశంబర్ 31వ తేదీన జరుగుతుంది.

విజయవాడ కౌన్సిల్ అత్యవసర సమావేశం రద్దు

విజయవాడ, డిశంబరు 29 : విజయవాడ పురపాలకసంఘ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నందున వాటిని మెరుగు పరచడానికి ఏమి చేయాలో ఆలోచించడానికి ఈ నాడు ఏర్పాటు చేయబడిన పురపాలక సంఘ అవసర సమావేశం రద్దు అయింది. 24 మంది సభ్యులు హాజరయిన ఈ సమావేశానికి చెయిర్మెన్ డా. జి. పూర్ణచంద్రరావు హాజరు కావలసిన ఉపాధ్యక్షులు శ్రీ దళవాయి సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

ప్రథమంలో శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ఒక అత్యంతరం లేవదీస్తూ, సమావేశం 3 గంటలకు జరుగుతుందని మొదట్లో ఒక నోటీసు జారీ చేయబడిందని, తరువాత మళ్ళీ 3 గంటలకు కాదు 2 గంటలకేనని మరో నోటీసు జారీ చేయబడిందని, అందువల్ల ఈ సమావేశం అక్రమమైనదని అందువల్ల ఈ సమావేశాన్ని రద్దు చేయాలని కోరారు.

శ్రీ పిరిపురపు కోటేశ్వరరావు ఈ అభ్యంతరాన్ని సమర్థిస్తూ, ఒకసారి పలానారోజున పలానా సమావేశం జరుగుతుందని నోటీసు జారీ చేయబడిన తరువాత అది కవున్సిల్‌లో అవుతుందని, దాన్ని మార్చుకోడానికి కవున్సిల్‌కు మాత్రమే హక్కు ఉన్నది గాని మరెవరికీ లేదని వాదించారు.

శ్రీ చలసాని వెంకటరత్నం 3 రోజుల లోపల మామూలు సమావేశానికి, 24 గంటల లోపల అవసర సమావేశానికి నోటీసు సభ్యులందరికీ అందితే చాలు, అందువల్ల ఈ సమావేశం సక్రమమేనని, అయితే ఇటువంటి అతి ముఖ్యమైన సమావేశానికి చెయిర్మెన్‌గాని, సెక్రటరీఇన్‌ఛార్జీగాని సభకు హాజరు కాకపోవడం సభను అగౌరవ పరచడం అనెఆవాన్ని పొందుపరుస్తూ తీర్మానం చేయాలని సూచించారు.

సభకు అధ్యక్షత వహించిన ఉపాధ్యక్షులు శ్రీ దళవాయి సుబ్బరామయ్య శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు లేవదీసిన అభ్యంతరానికి అంగీకరిస్తూ సమావేశాన్ని రద్దు చేశారు.

—:o:—

హైదరాబాద్, డిసెంబరు 29: తెలంగాణ కాంగ్రెసు కార్యవర్గం అత్యవసర సమావేశం ఆనవరి మొదటి తేదీ సాయంత్రం 3—30 గంటలకు జరుగుతుంది. మధ్యంతర ఎన్నికల విషయం పరిశీలిస్తారు.

విషపరిస్థితి లేకున్న ఆర్థిక వ్యవస్థ

పారిశ్రామిక కోత్పత్తి, ఎగుమతుల తగ్గుదల ధరల పెరుగుదల కారణమని భావన

బొంబాయి, డిశంబర్ 29 : పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల రేటు మందగించడం, ఎగుమతులు తగ్గడం, వినిమయ వస్తువులు, పారిశ్రామిక వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో 1970లో భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ఒడిదుడుకులకు గురియింది.

అయితే 1969—70లో వ్యవసాయోత్పత్తులు 995 లక్షల టన్నుల రికార్డు స్థాయికి పెరిగినవి గత సంవత్సరంకంటే ఇది 5.8 శాతం పెరిగింది.

వరుసగా మూడు సంవత్సరాలు పంటలు బాగావండిన ధరలు మాత్రం అధికంగా వుండడం విపరీతంగా వున్నది. సహేతుకమైన స్థాయికి ధరలను అదుపు చేయనిచో, నాన్న ప్రణాళిక తన లక్ష్యాల సాధనలో విఫలం కావచ్చు.

పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థలో ధరల పెరుగుదల కొంతవరకు అవివార్యం. ఈ ధరల పెరుగుదల 4 శాతం దగ్గర స్థిరపడితే అది ఆందోళన కరమైన విషయంకాదు కాని వినిమయ వస్తువుల టోకు ధరల సూచి గత సంవత్సరంకంటే 3 శాతం పెరిగింది.

1970 ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్య ఎగుమతులు, 1969లోకంటే 1.3 శాతం తగ్గినవి. ఉక్కు, ఇతర మనుక్రిక ముడిపదార్థాల కొరత దానికి ప్రధాన కారణం.

పన్నుల రాయితీలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం వున్నప్పటికీ, ప్రయివేటు రంగంలో పెట్టుబడిలో మాంద్యం ఏర్పడింది.దీనికి కారణం వనరుల కొరతకాదు. తగిన పెట్టుబడి విస్తృతి లేకపోవడమే. పారిశ్రామిక వర్గాలపై ప్రభుత్వ రంగం పెట్టుబడి వ్యయం కూడా స్తంభించి పోయింది.

ఈ ఏడాది మొదటి 5 మాసాలలోను పారిశ్రామికోత్పత్తి 5.5 శాతం మాత్రం పెరిగింది.

ఆర్థిక వ్యవస్థపై అదనపు ద్రవ్యోల్బణపు ఒత్తిడులు పడకుండా పరిశ్రమలు, వాణిజ్యం, వ్యవసాయ రంగాల ముఖ్యవనరులను తీర్చడానికి ఆర్థిక సహాయం చేయడం ప్రభుత్వ పరమవి విధానం ముఖ్యోద్దేశం.

బాస్క్ గెరిల్లాలకు మరణశిక్ష: స్పానిష్ న్యాయస్థానం తీర్పు

బుర్గోస్, (స్పెయిన్), డిశంబరు 29 : స్పానిష్ సైనిక న్యాయస్థానం బాస్క్‌గెరిల్లాలు 6 గురికి ఉరిశిక్ష విధిస్తూ నిన్న తీర్పు చెప్పింది. మరి 10 మందికి కూడా జైలు శిక్షలు విధించింది.

మరణ శిక్షలు విధించబడిన ఆరుగురిలో ముగ్గురికి రెండు వేరాలుకూడా రెండుసార్లు మరణశిక్ష విధించడం జరిగింది. ఈ శిక్షకు గురిఅయినవారిపేర్లు, ఫ్రాంసిస్కోజవీర్ ఇజ్కా ఎడ్వర్డ్ ఉరార్టె, జాక్విన్‌గోరోస్పిడి.

1968 ఆగస్టులో సాన్‌సబస్టియన్‌కు చెందిన పోలీస్ అధికారి మెలిటన్ మెంజనాన్‌ను హత్య చేసినందుకు సైముగ్గురికి మరణశిక్షలు విధించారు. బాస్క్ విప్లవోద్యమం ఇ. టి. ఎ.తో గల సంబంధాల కారణంగా కూడా వీరికి పరే మరణ శిక్ష విధించడం జరిగింది. మరణ శిక్ష విధించబడిన మరి ముగ్గురు పేర్లు జోసెడ్‌రాన్‌పారా, ఫ్రాంసిస్కోజవీర్‌లరెనా, మరియోజబనాయండా.

సైనిక న్యాయస్థానం 16 మంది నిందితులలో 15 మందికి మొత్తం 519 సంవత్సరాల ఆరుమాసాల నాలుగు రోజులు జైలుశిక్ష, 112500 రూపాయలు జరిమానా విధించింది. 16వ ముద్దాయి శ్రీమతి ఆరంజాజుఆరుబి విడుదల చేశారు.

మరణశిక్ష విధించబడిన ఆరుగురు బాస్‌గెరిల్లాలకు క్షమాభిక్ష పెట్టవలసిందిగా స్పానిష్ ప్రభుత్వాన్ని అంతర్జాతీయ జూరిస్ట్‌ల సంఘం నిన్న కోరింది.

ఈ మరణ శిక్షలు మానవ హక్కులను ప్రపంచస్థాయిలో దిగజారి పోయేట్టు చేయగలవని ప్రపంచ చర్చల మండలి పేర్కొన్నది.

బాస్క్‌గెరిల్లాల పై ఈ చర్యకు నిరసనగా పారిస్‌లోను, ఫ్రాన్స్‌లోని ఇతర చోట్ల ప్రదర్శనలకు పిలుపు ఇవ్వబడింది.

విజయవాడ కాకినాడ బస్సు సర్వీసు

ఆర్. టి. సి. పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 29 : విజయవాడ నుంచి కాకినాడకు ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, అవులపాలెం, మండపేట, రామచంద్రపురం, పిఠాపురం ఆర్. టి. సి.బస్సు రూటు ప్రారంభానికి తయారైన పథకాన్ని ఆమోదించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిలయించినట్టు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ రూటులో ఆర్. టి. సి. వారు మాత్రమే కనీసం రెండు, లేదా నాలుగుకు మించకుండా బస్సులు ఏర్పాటు చేస్తారు. ఈ బస్సులట్రిప్పులు కూడా ఆరుకు తగ్గకుండాను, రెండింటికి మించకుండాను ఉంటాయి.

ఒక బస్సును ప్రత్యేకంగా రిజర్వులోఉంచుతారు. సర్వీసు నిర్వహణకు,ప్రత్యేక సందర్భాలకు దీనిని వినియోగిస్తారు.

విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెంలలో ఇప్పుడున్న ఆర్. టి. సి. డిపోలో ఈ బస్సులు నిలవడానికి, మరమ్మతులకు తగిన ఏర్పాట్లు జరుగుతాయి.

ఈ రూటులోని ముఖ్యమైన బస్సుస్టాండులలో ప్రయాణికులకు సెల్టర్లు, మంచినీటి సమ్మాయి వైర్లాలు వేసవి కాలంలో ఏర్పాటు చేస్తారు.

ప్రతి ఉత్పత్తిద్వారా సమాలంధర తగ్గింపు

ఏలూరుసభలో మంత్రి భగవంతరావు వివరణ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, డిశంబరు 29: ఎగ్జైజు సుంకాన్ని ఇతర పన్నులను తగ్గించటం ద్వారా పెరుగుతున్న మూలధర తగ్గించవచ్చు అని ఎవరో వాయకులంటే అది నిజంకాదు. ఈ రోజున మన ఉత్పత్తిలో 60కోట్ల వరకు ఎగ్జైజు సుంకం లేదు. అటువైపున మన ఉత్పత్తి, మొత్తం ఉత్పత్తిలో నాల్గవ వంతు మాత్రమే. తగినంత ప్రతి త్వరలో ఉత్పత్తి చేయబడటం ద్వారా మాత్రమే అదిసాధ్యపడుతుంది అని చేనేత సంఘాల సమావేశంలో ప్రసంగిస్తూ చేనేత శాఖా మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అన్నారు.

శ్రీ గుడిపాటి గంగరాజు అధ్యక్షతన ఏర్పాటు చెయ్యబడిన చేనేత పరిశ్రమాభివృద్ధి సమావేశాన్ని ప్రారంభిస్తూ, శాసన సభ్యులు శ్రీ మాలే వెంకటనారాయణ, ప్రతి చేనేత పరిశ్రమికునికి చేతవస్త్రాల ఉత్పత్తికి తగిన మార్కెట్లు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.

చేనేత సంఘాల పత్రాలకు సమాధానం చెబుతూ శ్రీ అనగాని భగవంతరావు, ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చెయ్యబడ్డ మూలమిల్లులలో ఉత్పత్తిఅయ్యే నూలు తిన్నగా చేనేత పరిశ్రమిక ప్రతినిధులకు అందజేయబడక పోవటానికి కారణం, సదరు మిల్లుల నాటా దార్లు తమ సొంత నూలు మార్కెటింగ్ సెంటర్లలో ఈ నూలును అమ్ముకోవటమే అని చెల్లడించారు.

"నేతపని వాండకు రిబేటు ఇవ్వడం విషయంలో కడపజిల్లాలో జరిగిన అవకతవకల కారణంగా 1967 నుండి ఇది నిరిసి చేయబడింది, తిరిగి దీనిని పునరుద్ధరించే విధితో కేంద్ర ప్రభుత్వానికి, త్రివేండ్రంలోని అఖిలభారత చేనేత సంఘానికి విజ్ఞప్తులు పంపాయి. ఏమైనప్పటికీ త్వరలో ఈ రిబేటు ఏర్పాటు పద్ధతిపై ఒక నిర్ణయం జరగటం, పాత మిగులు రిబేటు ఇవ్వటం రాబోయే బడ్జెటులో చేరుటం కూడా సాధ్యపడుతుందని మంత్రి నాగ్లనం చేశారు.

రాష్ట్రంలో జరి ఉత్పత్తి స్యాక్టరిస్థాపన చాలని ముఖ్యమంత్రితో కలిసి నితాము నిర్ణయించుకున్నామని, కాని తత్సంబంధమైన రసాయనిక మిశ్రమాలు తయారీ రహస్యం గుజరాత్‌వారి చేతుల్లోనే ఉండిపోయిందని అలాగే రంగులు రసాయనాలు సరఫరాకు ఇరలకు లభించేలా అంధ్రలోనే తత్సంబంధమైన ఫ్యాక్టరీ పెట్టాలని కూడా తాము అనుకున్నామని, కాని అందుకు ఏ చేనేత సహకార సంఘము ముందుకు రాలేదని అంటూ ఏది ఏమైనప్పటికీ ముఖ్యంగా చేనేత వస్త్రాలు వాటిని నేసే పరిశ్రమికులకు గాని ముఖ్యంగా నేటితరం విద్యార్థులకుగాని అభిరుచి లేక పోవడమే చేనేత వస్త్రాల ఉత్పత్తి సమస్యకు ముఖ్య కారణం అని కూడా వారు పేర్కొన్నారు.

శ్రీ గుడిపాటి గంగరాజు తమ అధ్యక్షోపన్యాసంలో "వ్యవసాయ విభాగం తరువాత ఆర్థికాభివృద్ధి సంపదిలో పరిశ్రమ ఈ చేనేత పరిశ్రమేనని, అట్టి చేనేత పరిశ్రమికులలో చైతన్యం కొరవటానికి కారణం ఆర్థిక ఇబ్బందేకనుక వ్యక్తిగతంగా ప్రతి చేనేత పరిశ్రమికునికి తగిన ఆర్థిక సహాయం జరుగుతే అందేలా చూడాలని కోరారు.

ఉత్పత్తిని రాష్ట్రేతర ప్రాంతాలకు, రాష్ట్రంలోనికి అని రెండు భాగాలుగా విభజిస్తే పరిశ్రమలో ఇంత వత్తిడి ఉండదని వారు సూచించారు

ఇంకా ఈ సభలో పర్యటక సమాచార శాఖల పని, పర్చురణ విరియ్యు, కడువు సమాలు తదితరులు ప్రసంగించారు. ఏలూరు పట్టణ చేనేత పారిశ్రామిక సహకార సంఘం, వాష్టర్‌రీఫర్ ఆసోసియేషన్, స్పిన్నింగ్‌కాలనీ సభ్యులు మంత్రిని విడి విడిగా సమగ్రించారు.

—:o:—

లోక్‌సభ రద్దు ఆశ్చర్యకరంకాదు

ఫైనాన్షియల్ టైమ్స్ వ్యాఖ్య

లండన్, డిసెంబరు 29: లోక్ సభను రద్దుచేసి, మధ్యంతర ఎన్నికలు జరిపించాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి తీసుకున్న నిర్ణయంపై ఫైనాన్షియల్ టైమ్సు పత్రిక వ్యాఖ్యానిస్తూ ఇది ఎంత మాత్రం ఆశ్చర్యకరమైన నిర్ణయంకాదని పేర్కొన్నది.

గత సంవత్సరం జులైమాసంలో కాంగ్రెస్ పార్టీలో లీక వచ్చి, ప్రధాన మంత్రి తీవ్ర ధానాల పట్ల, ఆమె నిరంకుశపాలనపట్ల ఆక్షేపణల కల మితవాదులు తమ దారి తాము చూచుకున్నది. అగాయతూ ఇది అనుకున్నదే. అయితే ఎన్నికలజరిపించడంలో ఇకఎంతమాత్రం జాగుచేయరాదని ప్రధాన మంత్రి భావించడానికి తగినన్ని ఇతర కారణాలు ఉన్నాయి. నిరుద్యోగ సమస్య చాలా తీవ్రగా ఉండటం, ధరలు త్వరితంగా పెరుగుతుండటం మూలాలు ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలలో ఇదివరకే అసంతృప్తి ప్రబలింది. దేశ ఆర్థిక పరిస్థితి ఇంకా క్షీణించగలదని అనుకుంటున్నారు. ఇది జరుగకమునుపే ప్రజల ముందుకు వెళ్లడం వాంఛనీయమని శ్రీమతి గాంధి భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్న, దేశం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక, సాంఘిక సమస్యలను పరిష్కరించడానికి అవసరమైనంత మెజారిటీ కల ప్రభుత్వం ఏర్పడగలదని ఆశించవలసిఉంది. గతంలో భారతదేశంలో ముఖ్యమైన నిర్ణయాలను బుట్టదాఖలుచేసి, రాజకీయపు పెత్తనాలపై చాలాకాలాన్ని వృధా చేయడం జరిగింది. అని కూడా ఆ పత్రిక తెల్పింది.

లండన్ టైమ్సు పత్రిక సంపాదకీయం వ్రాస్తూ ఎన్నికల ఫలితం ఎలా ఉన్నా, భారత దేశం రాజకీయ అనిశ్చిత పరిస్థితి మరి కొంత కాలం కొనసాగుతుంది అని వ్యాఖ్యానించింది.

—:o:—

ఖమ్మం జిల్లా సమితి అధ్యక్షుల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కొత్తగూడెం, డిసెంబరు 29 : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ శాఖవారు లోగడ పంచాయతీ సమితుల పరిపాలనా నిర్వహణలో యుంచబడిన చిన్నతరహా నీటి పనులు,మంచి నీటి బావుల నిర్మాణములకు సంబంధించిన విధులను తొలగించి రాష్ట్రంలోని జిల్లా పరిషత్‌ల ఎగ్జిక్యూటివుఇంజనీర్లు నిర్వహించుటకు బదలీ చేయుటపై తమ తీవ్ర నిరసనను తెలియజేస్తూ, ఖమ్

ఆంధ్ర అసెంబ్లీకి కూడా ఎన్నికలు

ఢిల్లీలో ముఖ్యమంత్రి సంప్రదింపులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 :

లోకసభతోపాటు రాష్ట్ర శాసనసభకు కూడా ఎన్నికలు జరపడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సుముఖంగా వున్నారు. ఈ విషయమై ఆయన ఇక్కడ కేంద్ర నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

లోకసభకు అభ్యర్థుల జిల్లాపరిషత్ పల్లెమ, ఒక యేడాది తర్వాత శాసనసభలకు ఎన్నికలు జరుపడంలోని నిక్కచ్చి దృష్ట్యాను లోకసభతో పాటు శాసన సభలకు కూడా ఎన్నికలు జరపాలన్న వాదన వినబడుతున్నది.

లోకసభకు శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు జరుపడంవల్ల అభ్యర్థులు పని ఫిష్టగా ప్రచారం చేసుకోవడమే గాక, లోకసభ అభ్యర్థులకు ఖర్చులు కూడా తగ్గుతాయి.

ప్రతి పార్లమెంటరీ నియోజక వర్గంలోను ఆరు లేదా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వున్నవి.

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనడానికి ఇక్కడకు వచ్చిన ఇతర ముఖ్యమంత్రులతో ఈ విషయమై శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చించారు.

మహారాష్ట్ర మంత్రివర్గం నేడు నాగపూరులో అత్యవసర సమావేశం జరిపి రాష్ట్ర శాసన సభకు కూడా ఎన్నికలు జరుపడంలో గల మంచి చెడులను గురించి చర్చించింది.

మరల 30 వ తేదీన మంత్రివర్గం సమావేశమవుతుంది.

—:o:—

గిరిజన ప్రాంతాల వృద్ధికి 67 లక్షలు

హోమ్‌మంత్రి వెంగళరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29 : సీతంపేటలో నిర్మించనున్న నాలుగుగదుల ఉన్నత పాఠశాల భవనానికి, నాలుగు గదుల ఆశ్రమ పాఠశాల భవనానికి, బాలికల హాస్టల్‌కు రాష్ట్రహోమ్ మంత్రి శ్రీ కె. వెంగళరావు ఈ 24 వ తేదీన శంకుస్థాపన జరిపారు. ఉన్నత పాఠశాల భవనం, బాలికల హాస్టల్ భవనం నిర్మాణానికి రు. 50 వేలు చొప్పున, ఆశ్రమ పాఠశాల భవనానికి రు. 33 వేలు ఖర్చు కాగలదని అంచనా.

11 మాసాల క్రితం తాను శంకుస్థాపన జరిపిన గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల భవనానికి మంత్రి ప్రారంభోత్సవం జరిపారు. ఈ భవన నిర్మాణానికి రు. 20 వేలు ఖర్చు అయింది.

రు. 30 వేల ఖర్చుతో నిర్మించబడ్డ అతిథి భవనానికి కూడా శ్రీ వెంగళరావు శంకుస్థాపన జరిపారు.

తదనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ గిరిజనుల స్థితిగతులు మెరుగు పరచడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి పరచేందుకు రు. 67 లక్షలు కేటాయించడం జరిగిందనీ, గిరిజనులకు అప్పులు ఇచ్చేందుకు 'గిరిజన కార్పొరేషన్' అదీనంలో రు. 50 లక్షల ఉంచడం జరిగిందనీ తెల్పారు.

గిరిజన ప్రాంతాలలో కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించేందుకు లక్షలాది డబ్బు ఖర్చు చేయబడుతున్నదనీ, గిరిజనులవద్ద అటవీ ఉత్పత్తులను హెచ్చు రేట్లకు కొనగోలు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదనీ మంత్రి చెప్పారు. దోసుబాయ్ ప్రాంతంలో 200 ఎకరాల అటవీ ప్రాంతాన్ని రిజర్వు చేసి, గిరిజనులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించడమే కాక, దుస్తులు పుస్తకాలు ఇస్తున్నదనీ, గిరిజనులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని తమపిల్లలను విద్యావంతులను చేయాలనీ మంత్రి హితవు చెప్పారు. విద్యావంతులైన 40 మంది గిరిజనులకు ఇటీవల పోలీసు శాఖలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెల్పారు. పట్టభద్రుల్ల మాట విని తప్పు త్రోవ తొక్కక పక్కనైట్ల ఉద్యమాన్ని అణచి వేయడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిని గిరిజనులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. శ్రీరాములనాయుడు, ప్రసంగిస్తూ, ప్రభుత్వం సమకూరుస్తున్న అవకాశాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలనీ, కష్టపడి పని చేసి తమ స్థితిగతులను మెరుగుపరుచుకోవాలనీ హితవు చెప్పారు.

గిరిజన శాసన సభ్యుడు శ్రీ మల్లన్న ఏకాగ్రతతూ, పిల్లవర్గ పోలీసు పోస్టు ఏర్పాటు చేయాలనీ, సేద్యపు నీటి వసతులు ఏర్పాటు చేయాలనీ కోరారు.

సమితి అధ్యక్షుడు శ్రీ వి. ముకుందరావు వందన సమర్పణం చేశారు.

స్వతంత్రంగానే అకాలీదళ్ పోటి

చండీగఢ్, డిసెంబర్ 29: అధికార కాంగ్రెస్, సంస్థా కాంగ్రెస్, జనసంఘ, స్వతంత్ర పార్టీలు దేనితోనూ తాము పొత్తు పెట్టుకోదలచుకోలేదని అకాలీదళ్ ఉపాధ్యక్షుడు శ్రీ గురుచరణ్‌సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

మధ్యంతర ఎన్నికలలో తమ పార్టీ పంజాబ్ కార్యక్రమాల పైనే పోటీ చేయబడవన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

జనవరి 7 న ఖరారు

న్యూఢిల్లీ, డిసెంబరు 29 : కొత్త కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక పార్టీ కార్యవర్గం జనవరి ఆరవతేదీన జరిపే సమావేశంలో ఖరారు కాగలదని నిన్న ఇక్కడ తెలియ వచ్చింది.

పార్టీ పార్లమెంటరీ మహాసభ జరిగినప్పటి నుంచి సాధించిన విజయాలు, జాతీయ మహాసభలోను, అ తర్వాత పార్టీ ఎ. ఐ. సి. సి.లోను ఆమోదించబడిన కార్యక్రమాలు ఈ ఎన్నికల ప్రణాళికలో ప్రముఖంగా పేర్కొనబడగలవని తెలుస్తున్నది.

ఈ ప్రణాళిక రూపొందించడం తయారు చేయడానికి శ్రీ పి. సుబ్రహ్మణ్యానికి, శ్రీ సిద్ధార్థ శంకర్‌రేకు అధికారమిచ్చారు.

పార్టీ పార్లమెంటరీ బోర్డు జనవరి 6 నుంచి 10వ తేదీ వరకు ఇక్కడ సమావేశమై అభ్యర్థులను నిర్ణయిస్తుంది. ఈ లోపుగా ఎ. ఐ. సి. సి. అభ్యర్థుల జాబితాలను తయారు చేస్తుంది.

పార్టీ ఎన్నికల వ్యూహం కూడా పార్లమెంటరీ బోర్డు సమావేశంలో నిర్ణయించబడుతుంది. అలాగనప్పటికీ రాష్ట్రాలలోని పి. సి. సి.ల ఏకాభిప్రాయం గల పార్టీలతో ఎన్నికల పొత్తు బాట్లు చేసుకోవడానికి అనుమతి ఇవ్వబడినట్లు తెలుస్తున్నది.

అభ్యర్థుల నిర్ణయం రాష్ట్రాల వారీగా ఈ క్రింది తేదీలలో జరుగుతుంది :

జనవరి 6వ తేదీ : కేరళ, తమిళనాడు, హర్యానా, జమ్ము కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పుదుచ్చేరి, అండమాన్, లక్షద్వీపులు.

జనవరి 7 : ఆంధ్రప్రదేశ్, మైసూరు, అస్సాం, పంజాబు, గుజరాత్, నాగాలాండ్, బెంగాలు, గోవా, చండీగఢ్, మణిపూర్, త్రిపుర.

జనవరి 8 : ఉత్తరప్రదేశ్, బీహారు, ఒరిస్సా.

జనవరి 9 : రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్.

జనవరి 10 : ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ (అసెంబ్లీ స్థానాలు)

—:o:—

అసెంబ్లీ రద్దుకు మధ్యప్రదేశ్ వ్యతిరేకత

భోపాల్, డిసెంబరు 29: మధ్యప్రదేశ్ అధికార కాంగ్రెసు శాసనసభా పార్టీ నిన్న ఇక్కడ అత్యవసర సమావేశం జరిపి రాష్ట్ర శాసన సభను రద్దు చేయరాదని నిశ్చయించింది.

ఈ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా పత్రికల వారితో మాట్లాడుతూ పై విషయాన్ని చెప్పారు. శాసనసభకు 1972 లోపే ఎన్నికలు జరుగగలవని కూడా ఆయన తెలిపారు.

సంస్థా కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

2 వారాలలో తుది నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 29: నేడు ఇక్కడ జరిగే సంస్థా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎన్నికల వ్యూహంపై చర్చ జరుగుతుందని పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప విన్నిక్కడ పత్రికల వారితో చెప్పారు.

శ్రీ నిజలింగప్ప బెంగుళూరు నుంచి నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చారు.

ఎన్నికలలో పోటీ చేయడానికి తమ పార్టీ తమతో కలసి రాదలచిన ఏ ప్రజాస్వామ్య పార్టీతోనైనా సరే సహకరించగలదని ఆయన చెప్పారు.

వివిధ రాష్ట్రాల నుంచి రేపటికి తమకు నివేదికలు అందగలవని, పార్లమెంటరీబోర్డు సమావేశం జరిగిన తర్వాత ఈ నెల 31 వ తేదీన జనసంఘం, స్వతంత్ర పార్టీలతో తాము చర్చలు జరుపగలమని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ఎన్నికలకు ఉత్తమమైన రీతిగా అభ్యర్థులను నిర్ణయించేందుకు ముఖ్యమంత్రులతోను, పి.సి.సి.ల అధ్యక్షులతోను సంప్రదించగలమని ఆయన అన్నారు.

అభ్యర్థుల జాబితా పై మరి రెండు వారాలలో తుది నిర్ణయం జరుగుతుందని తాను భావిస్తున్నానని శ్రీ నిజలింగప్ప తెలిపారు.

—:o:—

విత్తనాల సంస్థ ఉద్యోగుల సమ్మె

విజయవాడ, డిసెంబరు 29 : బర్తరఫ్ చేయబడిన 22 మంది ఉద్యోగులను తిరిగి పనిలోకి తీసుకోవాలని, 1969—70 సంవత్సరానికి 20 శాతం బోనస్ యివ్వాలని కోరుతూ ఇక్కడి జాతీయ విత్తనాల సంస్థ ఎంప్లాయీస్ యూనియన్ భైఠాయించి సమ్మె ప్రారంభించింది. ఢిల్లీ అదేశాలనుసరించి ప్రాంతీయ శాఖలన్నీ ఈ కార్యక్రమం చేపట్టనున్నవని ప్రాంతీయ కార్యదర్శి శ్రీ పి. ఎస్. కె. భగవాన్ ప్రకటిస్తున్నారు.

వామపక్షాల ఐక్యతకు కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

పంజాబ్, హర్యానాలలో 14 సీటులకు పోటీ చేయడానికి జనసంఘం నిరయం

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : కేంద్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను కూడించడం, వామ పక్ష ప్రజాస్వామ్య శక్తులు బలీయంగా గల కొత్త లోక్ సభను సాధించడం ఎన్నికలకు సంబంధించి తన పార్టీ లక్ష్యమని మితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నిన్న ఒకతీర్మానంలో ప్రకటించింది.

కొత్త కాంగ్రెసులోని అభ్యుదయ శక్తులతో సహా దేశంలోని ఇతర వామపక్ష ప్రజాస్వామ్య శక్తుల మధ్య పరస్పర హేతుబద్ధ ఐక్యతను సాధించడం ద్వారానే ఈ లక్ష్యం నెరవేరుతుందని పై తీర్మానంలో పేర్కొన్నారు.

లోక్ సభకు మధ్యంతర ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా తమ పార్టీ తొమ్మిదవ మహాసభను వాయిదా వేశామని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రకటించారు.

పార్టీ మహాసభ మొదట అనుకున్న ప్రకారం వచ్చే ఏప్రిల్ చివరి వారంలో జరుగవలసి ఉన్నది. కొత్త పరిణామాల దృష్ట్యా పార్టీ మహాసభ జరిగే తేదీలను తర్వాత ప్రకటిస్తారు.

ఎన్నికల వ్యూహాన్ని నిర్ణయించి ఖరారు చేయడానికి పార్టీ కేంద్ర సెక్రటేరియట్ జనవరి 14, 15 తేదీలలో సమావేశమవుతుంది.

వామపక్ష శక్తుల కలయికను కొత్త కాంగ్రెసులోని మితవాద వర్గమేగాక, ఎస్. ఎస్. పి., మార్క్సిస్టు పార్టీలలోని అధిక సంఖ్యాకులు వ్యతిరేకించడమే ప్రధాన ఆటంకంగా ఉన్నదని, స్థానిక పరిస్థితులను బట్టి వామపక్షాలతో పొత్తు విషయమై మితవాదకమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖలు వ్యూహాన్ని తయారు చేసుకోవాలని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

కేరళ, పశ్చిమ బెంగాల్‌లో ఐక్య సంఘటనలు విచ్ఛిన్నం కావడానికి దారితీసిన విధానాలను మార్క్సిస్టులు విడనాడాలని మితవాద కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.

పి. ఎస్. పి. సన్నాహాలు

మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయడానికి తగిన సన్నాహాలు చేసేందుకు పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం ముగ్గురు సభ్యులతో సంఘాన్ని ఏర్పాటు చేసింది.

మధ్యంతర ఎన్నికలు జరిగినా కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు లేవని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేది తమ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో నిన్న మాట్లాడుతూ చెప్పారు.

మధ్యంతర ఎన్నికలు ఎందుకు జరుపుతున్నదీ తనకు ఇంతవరకు బోధపడ లేదని ఆయన అన్నారు.

కొత్త కాంగ్రెసుకు దేశంలో అనుకూల వాతావరణం ఉన్నట్లు ఆ పార్టీ నాయకులు భావించినందుననే ఇప్పుడా అర్థాంతరంగా ఎన్నికలు పెడుతున్నారని, ఇలాంటి సాంప్రదాయాన్ని ప్రవేశ పెట్టడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని శ్రీ ఎస్.కుంద్రా అన్నారు.

జనవరి 3న మార్క్సిస్టుపార్టి పోలిట్ బ్యూరో సమావేశం

మధ్యంతర ఎన్నికలు జరుగనున్నందున తమ పార్టీ వ్యూహాన్ని నిర్ణయించుకోవడానికై మార్క్సిస్టు పార్టీ పాలిట్ బ్యూరో జనవరి 3వతేదీన కలకత్తాలో సమావేశం జరుపుతున్నది.

పంజాబ్‌లో 7 సీట్లకు జనసంఘ్ పోటి

కర్నాల్ : పంజాబ్, చండీగఢ్, హర్యానాలలో వున్న మొత్తం 23 లోక్‌సభ స్థానాలలోను 14 చోట్ల తమ పార్టీ పోటీ చేస్తుందని జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యుధిష్ఠిర్ మెహ్రా ఇక్కడ చెప్పారు. పంజాబ్‌లో ఏడు చోట్ల, హర్యానాలో ఆరు చోట్ల, చండీగఢ్ పార్లమెంటు స్థానానికి తమ పార్టీ పోటీ చేస్తున్నదన్నారు.

బంగ్లా కాంగ్రెసు, కొత్త కాంగ్రెసు నాయకులు మొన్న రాత్రి కలకత్తాలో సమావేశమై ఎన్నికల ఒప్పందంగురించిచర్చించారు.

కేరళలో సంస్థా కాంగ్రెస్ చే ఎన్నికల విధి సమీక్ష

మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయడానికి సంస్థా కాంగ్రెసు కేరళ కమిటీ ఎన్నికల విధి సమీక్ష ప్రారంభించింది.

కొత్త కాంగ్రెసు, మితవాద కమ్యూనిస్టు పార్టీ లతోనూ తమ పార్టీ ఎన్నికల ఒప్పందాన్ని తయారు చేసుకోగలదని పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర నారాయణ్ పత్రికల వారితో చెప్పారు.

కేరళ కొత్త కాంగ్రెసు కార్యవర్గం జనవరి రెండవ తేదీన కొచ్చిన్‌లో సమావేశమై పోటీ చేయదలచిన అభ్యర్థుల సంఖ్యను, ఎన్నికల వ్యూహాన్ని గురించి చర్చిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. జె. ఆంటోని నిన్న కొచ్చిన్‌లో పత్రికల వారితో చెప్పారు. ఈ ఎన్నికలలో తమ పార్టీ సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలు సంపాదించడానికి ప్రయత్నించ గలదన్నారు.

ప్రస్తుతం ఉన్న ఐక్య సంఘటనలు ప్రతిపక్షానికి సీట్ల పర్దుబాట్లు జరుగుతుందని కూడా ఆయన తెలిపారు.

కేరళ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ పక్షుచ్ అబ్దుల్ రహమాన్ శ్రీ ఆంటోని ప్రతిపాదనను బలపరచారు.

రాష్ట్ర సంక్షేమ నిధి మహమహాలపై చర్చ

హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 29 : ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి నిర్వహణ పద్ధతిని గూర్చి ఉభయ శాసన సభలలోను ఇతరత్రా వచ్చిన ఆరోపణలను గూర్చి దర్యాప్తు చేసి, ప్రభుత్వానికి నివేదికను సమర్పించడానికి ఆంతరంగిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ జె. వి. రామిరెడ్డిని ప్రభుత్వం నియమించిందని రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న తెలియ జేశారు.

శ్రీ రామిరెడ్డి సంక్షేమ నిధి ఇంజారులకు నిర్వహించిన లాటరీలు అనియమిత వ్యవహారాలు పరిశీలిస్తారు.

ఈ లాటరీల నిర్వహణకు ఇప్పుడు ఐ. ఎ. ఎస్. అధికారిని నియమించడానికి చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుంది.

—:o:—

న్యూయార్క్‌లో వేంకటేశ్వర ఆలయం

మంత్రి రామలింగరాజు వెలడి

తంజావూరు, డిశంబరు 29 : న్యూయార్క్‌లో వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మించనున్నారని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఇటీవల ఇక్కడ పేర్కొన్నారు.

తిరుమల—తిరుపతి దేవస్థానం ఉమ్మడి శ్రేయో నిధిమండి దేవాలయ ధర్మకర్తలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

తమిళనాడుకు చెందిన ధర్మకర్తలు న్యూయార్క్ ఆలయానికి గలరన్నారు.

రామేశ్వరంలో రెండు లక్షల రూపాయల వ్యయంతోను, కుర్తాళంలో 1.5 లక్షల రూపాయల వ్యయంతోనూ విశ్రాంతి గృహాలు తిరుమల—తిరుపతి దేవస్థానంవారు నిర్మిస్తున్నారని ఆయన అన్నారు.

బొగ్గు ధర పెంపుదల సమస్య

కేంద్రం నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 29 : బొగ్గు ధరలు పెంచాలని బొగ్గు పరిశ్రమికులు చేస్తున్న అభ్యర్థనపై తుది నిర్ణయాన్ని కేంద్రమంత్రి వర్గం నేడు వాయిదా వేసింది.

బొగ్గుధర పెంపుదలవల్ల ఆర్థిక వ్యవస్థ మీద రాగల ప్రభావాన్ని నిపుణులు పరిశీలించ దానికిగాను ఇలా వాయిదావేయడం జరిగింది.

కేంద్రం—రాష్ట్రాల మధ్య సంధానపై పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సులపై తుది నిర్ణయం, శాంతి—భద్రతలు కాపాడడానికి కేంద్ర సాయుధ బలాలను రాష్ట్రాలకు పంపడానికి సంబంధించిన పరిస్థితులపై నిర్ణయాన్ని కూడా మంత్రి వర్గం వాయిదా వేసింది.

ఒరిస్సా అసెంబ్లీకి ఎన్నికలు

సింగ్‌దేవ్ సిఫార్సు చేసే అవకాశం

భువనేశ్వర్, డిశంబర్ 29: లోక్‌సభతో పాటు తమ రాష్ట్ర శాసనసభకుకూడా ఎన్నికలు జరపాలని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌దేవ్ గవర్నర్‌కుసిఫార్సు చేయగలరని విశ్వసనీయంగా తెలుస్తోంది.

జనవరి 3న మార్క్సిస్టుపార్టి పోలిట్ బ్యూరో సమావేశం

మధ్యంతర ఎన్నికలు జరుగనున్నందున తమ పార్టీ వ్యూహాన్ని నిర్ణయించుకోవడానికై మార్క్సిస్టు పార్టీ పాలిట్ బ్యూరో జనవరి 3వతేదీన కలకత్తాలో సమావేశం జరుపుతున్నది.

పంజాబ్‌లో 7 సీట్లకు జనసంఘ్ పోటి

కర్నాల్ : పంజాబ్, చండీగఢ్, హర్యానాలలో వున్న మొత్తం 23 లోక్‌సభ స్థానాలలోను 14 చోట్ల తమ పార్టీ పోటీ చేస్తుందని జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యుధిష్ఠిర్ మెహ్రా ఇక్కడ చెప్పారు. పంజాబ్‌లో ఏడు చోట్ల, హర్యానాలో ఆరు చోట్ల, చండీగఢ్ పార్లమెంటు స్థానానికి తమ పార్టీ పోటీ చేస్తున్నదన్నారు.

బంగ్లా కాంగ్రెసు, కొత్త కాంగ్రెసు నాయకులు మొన్న రాత్రి కలకత్తాలో సమావేశమై ఎన్నికల ఒప్పందంగురించిచర్చించారు.

కేరళలో సంస్థా కాంగ్రెస్ చే ఎన్నికల విధి సమీక్ష

మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయడానికి సంస్థా కాంగ్రెసు కేరళ కమిటీ ఎన్నికల విధి సమీక్ష ప్రారంభించింది.

కొత్త కాంగ్రెసు, మితవాద కమ్యూనిస్టు పార్టీ లతోనూ తమ పార్టీ ఎన్నికల ఒప్పందాన్ని తయారు చేసుకోగలదని పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర నారాయణ్ పత్రికల వారితో చెప్పారు.

కేరళ కొత్త కాంగ్రెసు కార్యవర్గం జనవరి రెండవ తేదీన కొచ్చిన్‌లో సమావేశమై పోటీ చేయదలచిన అభ్యర్థుల సంఖ్యను, ఎన్నికల వ్యూహాన్ని గురించి చర్చిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. జె. ఆంటోని నిన్న కొచ్చిన్‌లో పత్రికల వారితో చెప్పారు. ఈ ఎన్నికలలో తమ పార్టీ సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలు సంపాదించడానికి ప్రయత్నించ గలదన్నారు.

ప్రస్తుతం ఉన్న ఐక్య సంఘటనలు ప్రతిపక్షానికి సీట్ల పర్దుబాట్లు జరుగుతుందని కూడా ఆయన తెలిపారు.

కేరళ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ పక్షుచ్ అబ్దుల్ రహమాన్ శ్రీ ఆంటోని ప్రతిపాదనను బలపరచారు.

తూర్పు గోదావరిలో ఎరువుల కొరత

వ్యవసాయ శాఖ జోక్యానికి విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 29 : తూర్పు గోదావరి జిల్లాలో రసాయనిక ఎరువుల కొరతవల్ల రైతులు నిల్వ ఉన్న వ్యాపారస్తులు ధరలు విపరీతంగా పెంచివేశారని కర్షకవూడి రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సూరిబాబు పేర్కొన్నారు.

జనవరినుండి మార్చివరకు జిల్లాలో 50 వేల టన్నులు ఎరువు కావలసి ఉండగా ప్రభుత్వ మార్కెటింగ్ సంఘంతోను స్థానిక వ్యాపారులతోను 500 ల టన్నులకు లోబడి సరకు ఉన్నదన్నారు. దాళ్వాపంటకు, రబీ, ప్రత్తి, తమలపాకు వాణిజ్య పంటలకు ఎరువులు కావలసి ఉన్నాయి. వ్యవసాయదారులు జోక్యం కల్పించుకొని వెంటనే సరఫరాను చేర్చి పంపిణీ చేయాలన్నారు.

హిప్పా వర్షాలు తెగుళ్ల కారణంగా తెల్ల పెట్టు ప్రాంతాలలో దాళ్వా పంటకు, ఆలస్యమైనాయన్నారు.

తెగుళ్ల నివారణలో రైతులకు ప్రభుత్వం తోడ్పడాలన్నారు.

ప్రత్తిసాగులో ఎక్కువ ధరకు కొనుగోలు కేంద్రం కూడా ఆలస్యం అయ్యాయి వాణిజ్య [illegible]

ఏలూరులో పెప్సువారి హర్తాళ్

ఏలూరు, డిసెంబరు [illegible] ఎదురవుతున్నదని ఆరోపిస్తూ [illegible] ఏలూరు పట్టణ బంద్ పాటించారు. [illegible] పెప్సు వారు, [illegible] పెప్సు ఉత్పత్తులు [illegible] పేరిట [illegible] కలుసుకుని [illegible]

[illegible] రైతులు [illegible] అమ్మకందారులు [illegible] కేంద్రం ఏర్పాటు [illegible] కోరారు.

ఫ్రెంచి ధోరణిలో పార్టీభావానికి సోపానం
బీహైవ్ బ్రాందీ స్వారస్యం!
ఫ్రాంసు దేశపు బంగారు సూర్యరశ్మిలో
పండే చక్కని తెల్ల ద్రాక్షపండ్ల నుంచి
బీహైవ్ బ్రాందీ మజాగల రుచి లభిస్తుంది

భారతదేశ మంతటా ఇప్పుడు లభించే ఫ్రెంచి బుకే బ్రాందీ ఇది ఒక్కటే

ఒక తుంపర పైన బీహైవ్ బ్రాందీ ఫ్రాంసులో పార్టీలను వైభవంతం చేసింది. దీనిని ప్రేమించే వారు స్వల్పంగా గాని లేక పోయాలో గాని లేక గుక్కలైన బ్రాందీలను ఇష్టపడడం సహజమేనే కాకపోయిన్నీ. లోపలికి ముందుగా గాని లేక తర్వాత గాని. ఏకాంతంలోనూ, ప్రజా సౌహార్దంలోనూ. ఎప్పుడు తాగినా దీనిని మీరు ఆస్వాదించి ఆనందించడంలో తెలుసుకోగలరు.
ఫ్రాంసు మంచి కిసుమతి చేయబడిన హైదరాబాదీ బ్రాందీ కాన్యెక్షేట్‌తో సేకరించబడి అద్భుత బీహైవ్ బ్రాందీ భారతదేశంలో తయారుచేయబడు బడ్డారి. కేవల సంవత్సరాలకు పైగా ఫ్రెంచివారు దాహోహం అయిపోవడం దీని శక్తిని చేయడమే. ఫ్రాంసులో దీనిని 'బ్యారింగ్ పైన్' అని అంటారు. మీ పార్టీలను బీహైవ్‌తో అలంకరించుకుంటే ప్రత్యేకత ప్రత్యేకమవుతుంది.

బీహైవ్ బ్రాందీ రుచితో ఫ్రాంసులో మీ విహారం.

ASP/BH-3A

భారత
జాతీయ తపాలా
బిళ్లల ప్రదర్శనము
1970

అరుదైన ప్రదర్శన

ఆకర్షణీయమైన తపాలా బిళ్లల మొదలైన వస్తువుల ప్రదర్శన, విటి ప్రేమికులు —600 కు పైగా ఉంటాయి. తపాలా కార్యాలయముల నుండి దారిత్రాత్మకమైన వస్తు విశేషాలు —పురాతన ఎన్వెలప్పులు, అచ్చు కూర్పులు, లిథోగ్రాఫులు, రంగు రంగుల సమూనాలు— ఇవన్నీ ప్రదర్శింపబడతాయి. కొన్ని ఇరుగు పొరుగు దేశాల తపాలా సంస్థల వస్తు ప్రదర్శన—తపాలా బిళ్లల అమ్మకము, ప్రదర్శన స్థలము వద్ద జరుగుతుంది.

ఇతర ఆకర్షణలు
■ 1 జూ, 20 పై. విలువలో రెండు జ్ఞాపకార్థ తపాల బిళ్లలు విడుదల చేయబడతాయి.
■ మొదటి రోజు కవర్లు మరియు అధికార ఇన్‌వెల్పు—70 కవర్లు—ఒకొక్కటి 5 పై.
■ ప్రత్యేక కేన్సిలేషన్లు—ప్రతి ప్రదర్శన దినము ఒకొక్కటి.
■ ఇన్‌వెల్పు—70 మాక్సిమర్ వెల 1జూ. కేటలాగ్ వెల 50 పై

మీకు కావలసిన వస్తువులకై పోస్టు మాస్టరు, పార్లమెంటు స్ట్రీట్. న్యూఢిల్లీ-1 వారికి కొరకు వ్రాయండి.

డిసెంబరు 23, 1970 నుండి
జనవరి 6, 1971 వరకు
న్యూ అతిథిగృహము. మోతిలాల్ నెహ్రూ మార్గము, కారాంచంద్ రోడ్డు, న్యూ ఢిల్లీ వద్ద

ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంకాలం 8 గంటలవరకు జరుగుతుంది

భారత తపాలా వ్యవస్థచే నిర్వహణ.

इन्पेक्स
INPEX
भारत निर्यात
70
NEW DELHI

నేపాల్-భారత్ మధ్య వాణిజ్య, రవాణా ఏర్పాట్లు

కొత్త ఒప్పందం కుదిరేవరకు పాత ఒప్పందం కొనసాగింపు: భారత్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 29: నేపాల్ కొత్త వాణిజ్య, రవాణా ఒప్పందం కుదిరే వరకు ప్రస్తుత వాణిజ్య, రవాణా ఒప్పందాలను భారత్ విరవధికంగా విస్తరించింది.

అంతకుముందు పాతఒప్పందం 1970 అక్టోబరులో ముగియడంతో ఈ ఏడాది చివరి వరకు తాత్కాలికంగా ఈ ఒప్పందాలను పొడిగించారు.

పాత ఒప్పందం ముగిసినప్పటి నుండి కొత్త ఒప్పందం విషయమై భారత్—నేపాల్ల మధ్య పరంపరగా సర్వలు జరిగినవి కాని ఇంతవరకు ఫలించలేదు.

ఉభయదేశాల మధ్య కొత్త వాణిజ్య, రవాణా ఒప్పందం పై సంతకాలు జరిగేవరకు ప్రస్తుత ఏర్పాట్లు కొనసాగగలవని విదేశ వాణిజ్యమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా గతరాత్రి చేసిన ప్రకటనలో తెలిపారు.

కొత్త ఒప్పందం కుదిరే వరకు నేపాల్కు పాలు, ఉప్పు, వస్త్రాలు, కిరసనాయిలు, నూనెలు ఎగుమతికి సౌకర్యాలను భారత్ కొనసాగించగలదని శ్రీ మిశ్రా ప్రకటన స్పష్టం చేసింది.

నేపాల్ నుంచి ప్రాథమిక ఉత్పత్తుల దిగుమతులూ కస్టమ్స్ సుంకాల రాయితీ పద్ధతి పై కొనసాగుతుంది.

మూడవ దేశంనుంచి నేపాల్కు ఎగుమతి, దిగుమతి వాణిజ్యం భారత్గుండా జరుగడానికి కూడా తగు సౌకర్యాలు కల్పించబడతాయి.

—:o:—

మండలిక వెంకటశాస్త్రి సంతాపసభ

ఏలూరు, డిశంబరు 29: స్థానికసంస్కృతి పాఠశాలలో జరిగిన కీ.శే. బ్రహ్మశ్రీ మండలిక వెంకటశాస్త్రిగారి సంతాపసభలో శ్రీ అవంత పద్మనాభశాస్త్రి ప్రసంగించారు. శ్రీమండలిక వారు శాస్త్రాలు తరించడం కోసంగాని, వ్యాపారాల కోసం కాదని గ్రహించిన మహావ్యక్తి అని, జీవితకాలం తర్కవేదాంతాలను శిష్యులకు బోధించడంలోనే గడిపినారని అన్నారు.

శ్రీ ఈదర వెంకట్రామయ్య అధ్యక్షత వహించిన ఈ సంతాప సభలో శ్రీ కప్పగంతుల సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ మంచాల సుబ్బారావు, శ్రీ పీతాంబరశాస్త్రి, శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి తదితరులు శ్రీ శాస్త్రిగారి మృతితో తమగాడ సంతాపాన్ని తెలియజేశారు. శ్రీ శాస్త్రిగారి మృతికి సంతాపాన్ని తెలుపుతూ కంచికామకోటి పీఠాధిపతుల నుండి తదితర ప్రముఖులనుండి సందేశాలు అందినవి. (స్వ. వి.)

వినియోగంకాని హరిజన సంక్షేమనిధి

విశాఖపట్నం జిల్లా పరిస్థితి పై మంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిశంబరు 29: విశాఖ జిల్లాకు హరిజన సంక్షేమానికి సంవత్సరానికి మంజూరుచేసిన రు 2 లక్షలు ఇంతవరకు వినియోగమవలేదనీ ఉద్యోగాలలో 14 శాతం హరిజనులకు 4 శాతం గిరిజనులకూ కేటాయింపు జరగడం, ఆర్థిక తదితర పరిస్థితులు ఆలోచిస్తే ప్రక్రమమేనని మంత్రి శ్రీ పెరుమాళ్ళు స్థానిక హరిజనుల సమర్పించిన వినతి పత్రానికి జవాబు చెప్పుతూ అన్నారు.

వినతిపత్రంలో గుంటూరు జిల్లాకు ఇచ్చినట్లు విశాఖజిల్లా పరిషత్తుకు కూడా రు 2 లక్షలు 20 వేల నుంచి 20 లక్షల పేర పెంచమని హరిజనులు కోరారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ యస్. ఆర్. ఏ. యస్. అధ్యక్షత వహించారు. హరిజనులకు ఇస్తున్న విద్యార్థి వేతనముల మూల్యము పెంచేందుకు ప్రయత్నించేస్తానని మంత్రి అన్నారు.

తుఫాను బాధితులకు ఏర్పాటు చేసిన నిధులనుండి స్వయం కృషితో నెలకొల్పబడిన వ్యవస్థలు సహకరిస్తే గృహవసతులు నిర్మాణము చేయుటకు ప్రయత్నం చేయగలమన్నారు. తుఫాను నిధులలో 25 శాతం గృహవసతులు ఏర్పాటు చేయుటకు కేటాయించబడిందన్నారు.

ఈ సంవత్సరము హరిజన సంక్షేమమునకు మంజూరు చేసిన రు 8 కోట్లలో బంజరులు పంపిణీ నుంచి నివేశన స్థలములు యివ్వడమూ విద్యార్థి వేతనములు ఇవ్వటమూ అన్నీ పున్నయన్నారు.

ఈ సమావేశమునకు ముందు సమావేశమయిన విషయ నిర్ణయ సభ విశాఖపట్టణం టవున్ప్లానింగ్ ట్రస్టు అధినములో క్రయము చేసిన నివేశన స్థలములలో నాలుగోవంతు హరిజనులకు కేటాయించి ఇండ్లస్థలములేని ప్రతి హరిజనుడికీ చ: గ. 150 చొప్పున ఇవ్వవలసిందని తీర్మానించింది.

కీ: శే: డా. అంబేద్కర్ భవనిర్మాణము నకూ, ఆయన శిలావిగ్రహము ప్రతిష్ఠాపనకూ ధనం మంజూరు చేయవలసిందని ప్రభుత్వమును కోరుతూ విషయ నిర్ణయ సభలో తీర్మానించబడింది.

—:o:—

నిరుద్యోగం, ధరల పెరుగుదలకు నిరసన

విజయవాడ, డిశంబరు 29: నిరుద్యోగం, ధరలపెరుగుదలకు నిరసనగా స్వతంత్రపార్టీ కార్యకర్తలు అన్ని స్థాయిలలోను జనవరి 4న తేదీన "నిరసన దినోత్సవం" జరిపి ఊరేగింపులు, ప్రదర్శనలు జరిపి, కార్మిక, ఆర్థిక మంత్రులకు మెమొరాండాలు సమర్పించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ పట్టుపట్టి చేశారు.

మధ్యంతర ఎన్నికలు: వేర్వేరు రాష్ట్రాలలో పార్టీల సన్నాహాలు

మద్రాసు, డిసెంబరు 29: రానున్న మధ్యంతర ఎన్నికల విషయంలో తమ తమ ఉద్దేశాలు నిర్ణయించుకునే నిమిత్తం తమిళనాడు పార్టీలు సన్నద్ధమవుతున్నాయి.

శ్రీ ఎం. కరుణానిధి తమ పార్టీ కార్యకర్తలతో దీర్ఘంగా చర్చలు జరిపారు.

సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ రాష్ట్ర కార్యవర్గం జనవరి 2 న సమావేశమవుతుంది అని ప్రకటించారు. ఆనాడు తమ పార్టీ ఇతర పార్టీల పొత్తు విషయం కూడా చర్చించుతారని శ్రీ కామరాజ పేర్కొన్నారు.

జనవరి 11 న డి. ఎం. కె. పార్టీ కార్యవర్గం సమావేశం అవుతుంది.

స్వతంత్ర పార్టీ జిల్లా యూనిట్లకు తంతులు పంపించింది. జనవరి రెండవ తేదీలోగా తాత్కాలిక అభ్యర్థుల జాబితాలు పంపించాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

తమిళనాడు అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలా? అన్న విషయం ఇంకా ఆలోచనలోనే వున్నది.

ఒరిస్సా అసెంబ్లీ రద్దుకు ముఖ్యమంత్రి సుముఖత

భువనేశ్వర్, డిసెంబరు 29: ఒరిస్సా మిశ్రమ ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. యన్. సింగదేవ్ ఈ నెలాఖరుకు తమ రాష్ట్ర అసెంబ్లీని రద్దు కోరుతూ గవర్నర్ వద్దకు వెళ్లగల సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయి. లోకసభ ఎన్నికలతోనే అసెంబ్లీ ఎన్నికలు జరగాలన్న అభిప్రాయమే ఇక్కడ వున్నట్లు తెలుస్తోంది.

నిన్న పుదయం ఈ విషయంలోనే ఢిల్లీలో వున్న ఆర్.ఎన్. సింగదేవ్ భువనేశ్వర్కు ట్రంకు టెలిఫోన్ చేసి తమ మంత్రివర్గ సహచరులతో మాట్లాడారు. జనవరి 2 న భువనేశ్వర్కు తిరిగి రావలసిన శ్రీ సింగ్దేవ్ తమ పర్యటనను తగ్గించుకొని 31 నాటికే ఇక్కడికి వచ్చేస్తున్నారు.

డి. ఎం. కె. పార్టీ

మద్రాసులో జనవరి 11 న జరుగనున్న ద్రవిడమున్నేట్ర కజగం సర్వ ప్రతినిధి మండలి సమావేశం 3 వ తేదీనాడే జరుపవలెనని నిర్ణయించింది. ఆ ముందు రోజే కార్యవర్గం సమావేశం కానున్నది.

మైసూర్ జనసంఘ్

హుబ్లీ, డిసెంబరు 29: కర్ణాటక జనసంఘ కార్యదర్శి శ్రీ భాసూరావుదేశ్ పాండే పై ప్రకటనమనరించి మైసూరులో లోకసభ స్థానాలకు జనసంఘం 12నుంచి 15స్థానాలకు మించి పోటీ చేయదు. కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు అభ్యర్థుల జాబితాను పై ఏడాది జనవరి 2, 3 తేదీలలోగా పంపివేయగలమని అయిన అన్నారు.

శ్రీ యోగదత్తశర్మ రాష్ట్రపతి

జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యోగదత్త శర్మ రాష్ట్రపతి దేశ పరిపాలన చేయటానికివేరొక నలుగురు మందలిని నేమకోవాలని కోరారు. ప్రధాన మంత్రి ఇందిరాగాంధి మంత్రివర్గం దేశాన్ని పరిపాలించటం ఇనేరి రాజ్యాంగానికి కళంకం ఆపాదించటం కాగలదు. రాష్ట్రపతి నలుగురు మందలి ఏర్పాటు చేసుకొని అందులో వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన అధికారులకు ప్రతినిధులకు స్థానం ఇవ్వాలి.

శ్రీ ఎస్. డి. మిశ్రా సూచన

ఇది ఇలా వుండగా సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా ఈ ప్రధాని ఇందిరాగాంధి ఆపద్ధర్మ ప్రభుత్వాన్నితొలగించి దాని స్థానే విశాల ప్రాతిపదికపై ఒక తటస్థ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మధ్యంతర ఎన్నికలు ప్రధాని నివాసనకరమైన విధానాలకు స్వస్తి చెప్పగలవని ఆమె, ఆమె మిత్ర మండలి నోడిపోగలదని ఆయన ఆశించారు.

డి. ఎం. కె. ముఖ్యమంత్రి ఆశాభావం

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి గతరాత్రి ఆకాశవాణిలో ప్రసంగిస్తూ మధ్యంతర ఎన్నికలు ప్రజలలో నలిగిపోయి అడుగున పడివున్న వర్గాల వారికి కొత్త శక్తిని అరంభించే అవకాశం ఇవ్వగలవు అన్నారు. దేశంలో సోషలిజానికి నాంది పడగల అవకాశం ఇప్పుడు ప్రజల చేతుల్లో వున్నది. అని డి. ఎం. కె. నాయకులు అన్నారు.

ప్రస్తుతం జయాపజయాల నిర్ణయం ప్రజల చేతిలో వుంది. నాకు ప్రజాస్వామ్యం పీద ప్రజలమీద పూర్తి విశ్వాసమున్నది అని ఆయన అన్నారు.

ఢిల్లీ నుంచి జనసంఘ్

ఢిల్లీ నియోజకవర్గంలో 7 లోకసభ స్థానాలున్నాయి. ఈ ఏడు స్థానాలకు కూడా జనసంఘం పోటీ చేయాలని నిర్ణయించుకున్నది. అభ్యర్థులపేర్లు మరోవారం రోజులలో ప్రకటితమవుతాయి.

ఢిల్లీ జనసంఘ నాయకుడు శ్రీ వి. కె. మల్హోత్రా ప్రధాన మంత్రి ఆకాశవాణి ద్వారా ప్రజలకు ఇటీవల చేసిన ప్రకటన ఎన్నికల ప్రచారంలో కూడుకుని వున్నదనీ ఆమె ఈ విధంగాచేసి అధికారాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు.

ఆకాశవాణిలో ఎన్నికల ప్రచారం ఈ విధంగా చేసుకునే అవకాశం ఇతర పార్టీలకు కూడా ఇవ్వాలని ఆయన అన్నారు.

గుజరాత్ కొత్త కాంగ్రెస్

గుజరాత్ ప్రదేశ్ కొత్త కాంగ్రెసు కార్యవర్గం డిసెంబర్ 31 నాడు సమావేశమై మధ్యంతర ఎన్నికలపై చర్చించుతుంది.

ఈ విషయాన్ని ప్రకటించిన పార్టీ కన్వీనర్ శ్రీ కాంత్ బాల్ గియా ముగ్గురు సంస్థా కాంగ్రెసు ఏ. ఐ. సి. సి. సభ్యులు తమపార్టీలో చేరారు అని పేర్కొన్నారు. శ్రీయుతుల మనూభాయ్ షా, చిమన్బాయి పటేల్, ఘన శ్యాంఒరూలు కొత్తకాంగ్రెసులో చేరారు.

పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర పి. ఎస్. పి. పార్టీ కార్యదర్శి శ్రీ సమర్ గుహ పశ్చిమ బెంగాల్లో ప్రస్తుతం వున్న అరాచక స్థితిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు చాలా ప్రమాదకరమైనవి, అవి రాష్ట్రాన్ని అతివాదుల చేతుల్లో పడవేసే ప్రమాదం వున్నది. ఈ స్థితి నుంచి కాపాడుకోవానికి దేశంలో జాతీయ ప్రజాస్వామ్య పక్షాలన్నీ కూడా కలసి పని చేయాలనిఆయన అన్నారు.

"గాలివాన"కు ఉత్తమ బహుమతి

విజయవాడ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రదర్శన

వాల్తేరు, డిశంబరు 29: ఆంధ్ర విశ్వవిద్యాలయం నాటక సంఘం నిర్వహించిన అంతర్ కళాశాల నాటక పోటీలలో విజయవాడ ఎస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలవారు ప్రదర్శించిన గాలివాన కు ఉత్తమ బహుమతి లభించింది. గాలివానలో రామయ్య పాత్ర ధరించిన శ్రీ పి. ఎస్. రామప్రసాదరావుకు ఉత్తమ నటుని బహుమతి, గాలివానలో సుందరి పాత్ర ధరించిన కుమారి డి. ఫణికి ఉత్తమనటి బహుమతి లభించాయి.

గాలివాన దర్శకుడు శ్రీ ఎమ్. టి. పి. రాధాకృష్ణమాచార్యకు ఉత్తమ దర్శకుని బహుమతి లభించింది.

ఎ. జె. కళాశాల బందరు వారు ప్రదర్శించిన మాతృశ్రీలో గేయశ్రీ పాత్రధారి శ్రీ ఎమ్. ఎస్. బోసుకు ఉత్తమ హాస్యనటుని బహుమతి లభించింది.

—:o:—

స్పిరిట్ ఉత్పత్తికి నిర్బంధాలు

విజయవాడ, డిశంబరు 29: వార్నిషులు, ఫ్రెంచి పాలిసులు మొదలైన వాటిని తయారు చేసేందుకు వాడే 'డినేచర్డ్ స్పిరిట్'ను తయారు చేయటం, అమ్మటం, రవాణా చేయటంలో నిర్బంధాలు, కోతలు విధిస్తే ఉత్పత్తిదారులకు ఉత్సాహం తగ్గిపోయి ఉత్పత్తి కుంటుపడుతుందని స్పిరిట్ ఓనర్లు ఫ్రెంచిపాలిష్ మాన్యుఫాక్చరర్ల అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి సమర్పింపబడ్డమెమొరాండంలో పేర్కొనబడింది. మద్యపాన నిషేధం అమలులో వున్నప్పుడు యిటు వంటి నిర్బంధాలు, కోతలు లేవని, తెలంగాణాలో కూడా లేవని, ఆ మెమొరాండంలో స్పష్టం చేయబడింది.

అందువల్ల ప్రస్తుతం అమలులోవున్న నిబంధనలనే పుంచాలని ప్రతిపాదనలోవున్న నిర్బంధాలు, కోతలు, లైసెన్సింగ్ విధానానికి స్వస్తి చెప్పాలని వారు కోరారు.

కనీసం రు 500ల నుండి 10 వేల రూపాయలకు మించని బల్కు ఆర్డరుకు లిట్టరుకు 20 పైసలు చొప్పున సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లించాలని ప్రతిపాదనలో వుందని లిట్టర్ స్పిరిట్ఖరీదు 40 పైసలుఅయినప్పుడు 50 శాతం సెక్యూరిటీ డిపాజిట్లు కట్టాలని విధించడం సామాన్య స్పిరిట్ వ్యాపారులకు కష్టసాధ్యం కాబట్టి ఆ ప్రతిపాదనను విరమించవలసిందిగా కోరారు.

అన్నారు.

శ్రీ పాదపాదస్వామి వాఖ్య

సంస్థా కాంగ్రెసు నాయకులు శ్రీ గురుపాదస్వామి లోకసభ రద్దు చర్య శ్రీమతి గాంధి చేసిన "జూదగాండి" చర్య అన్నారు. ఈ సమావేశం సంస్థా కాంగ్రెసు ఎదుర్కొని తగురీతి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు.

మైసూర్ పి. సి. సి. సమావేశంలో మాట్లాడుతూ సంస్థా కాంగ్రెసు ఒంటరిగా నుండిపోక అవసరమైతే ఇతర పార్టీలతో పొత్తు కలియాలి అన్నారు.

శ్రీ బలరాజ్ మధోక్ అభిప్రాయం

జనసంఘం నాయకులు శ్రీ బలరాజ్ మధోక్ బొంబాయిలో మాట్లాడుతూ రేపటి ఎన్నికలలో జనసంఘం కోరుతున్నది బ్రహ్మాండమైన ఐక్య సంఘటన కాదు అనీ గొప్ప పరస్పర సహకారాన్ని కోరుతున్నదని అన్నారు. ఈ గొప్ప సహకారాన్ని జనసంఘం ఆశిస్తున్న పార్టీలలో ముఖ్యంగా సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర పార్టీ, బి. కె. డి. మున్నగునవి వున్నాయి అని ఆయన అన్నారు.

పణాళిక అమలుకు ఎన్ని ఇబ్బందులైదు

లోక్సభకు మధ్యంతర ఎన్నికల ప్రకటనపై ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షుని వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిశంబరు 29: లోక్సభకు మధ్యంతర ఎన్నికలు జరుగ నున్నట్లు వెలువడిన ప్రకటన మూలంగా ప్రణాళికా కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియ జేశారు.

"వార్షిక ప్రణాళికలు గతంలో పలెవే అమలు అవుతూ ఉంటాయి. రాష్ట్రాలలో వచ్చే నెల ప్రణాళికా సంఘం సమావేశాలు అనుకున్న ప్రకారం జరిగిపోతాయి అని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

"ఈ జాతీయ కృషిపై (ప్రణాళికల అమలు) రాజకీయ మార్పుల ప్రభావం ఉంటే ప్రయోజనం లేదు అని కూడా ఆయన అన్నారు.

మధ్యంతర ఎన్నికల ప్రకటన దృష్ట్యా నిన్న జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘ సమావేశంలో ముఖ్యమంత్రుల వైఖరిలో మార్పువస్తేనైనా వచ్చిందాలని ప్రశ్నించగా, అందరు ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు సమావేశంలో పాల్గొన్నారనీ, చర్చలలో వారు చాలా ఆసక్తి చూపారనీ డా: గాడ్గిల్ సమాధానం చెప్పారు.

వచ్చే ఏడాది కేంద్ర ప్రభుత్వం బడ్జెట్కు సంబంధించినంతవరకు ప్రణాళికా సంఘం చేయవలసిన పని చేస్తుందని ఆయన తెల్పారు.

కులు శ్రీ జొన్నాడ వి. రమణమూర్తిగార్లకు జిల్లా సంఘంవారు సన్మానం చేశారు. శ్రీరామ్ భీమశంకరం శ్రీ గోపాలకృష్ణకు, శ్రీ జి. రామచంద్రరావు శ్రీ రమణమూర్తికి పుష్పమాలలు సమర్పించారు. కృష్ణా జిల్లా సంఘం తరపున మాజీ కార్యదర్శి శ్రీ గుప్త వారుభయులకు సన్మానం చేశారు.

శ్రీ గోపాలకృష్ణ ప్రసంగిస్తూ విదేశాలలో ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండానే మందుల వ్యాపారస్తులు వినియోగదారులకు అనేక విధాలుగా సేవ చేయటమే కాక వ్యాపారం అభివృద్ధి కావటానికి అనేక చర్యలు తీసుకుంటారన్నారు. మందుషాపులవారు లుచ్చేరసీదులలో మందుపేరు ఉదహరించరని వైద్యుని సలహా లేకుండా రోగులు మందులు కొనుక్కునే ప్రమాదాన్ని అరికట్టటానికి అలా చేస్తారన్నారు. శ్రీ మాధవశర్మ వందన సమర్పణ చేశారు.

మందుల ధర కంట్రోలు ఉత్తర్వులపై యిబ్బందులు

కృష్ణాజిల్లా మందుల రిటైలర్ల మహాసభలో పలువురి ఆవేదన

విజయవాడ, డిసెంబరు 29: మందుల ధరల కంట్రోలు ఉత్తర్వు అమలులోరిస్టైలు వర్తకులు ఎదుర్కొంటున్న యిబ్బందులను పరిశీలించటానికి కేంద్ర ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నెలకొల్పిందని, ఆ ఉపసంఘం నివేదిక డిసెంబరు నెలాఖరులోగా సమర్పించబడగలదని ఆశించబడిందని ఆ రిపోర్టు ఫలితంగా సత్ఫలితాలు రాగలవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రగ్స్ డ్యూటీ కంట్రోలర్ శ్రీ సి. గోపాలకృష్ణ ఆశించారు.

మొన్న ఇక్కడ హోటల్ నటరాజలో జరిగిన ది కృష్ణా కెమిస్టుల, డ్రగ్గిస్టుల అసోసియేషన్ 27 వ వార్షిక మహాసభలో శ్రీ గోపాలకృష్ణ ప్రసంగించారు. ఈ మహాసభలో జిల్లాలోని అన్ని ప్రాంతాలనుండి ప్రతినిధులు విశేషంగా పాల్గొన్నారు.

ఉదయం సంఘ అధ్యక్షులు శ్రీ జె. కృష్ణమూర్తి ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ జి. వి. సుబ్బారావు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ ఎస్. కె. ఎం. కె. ప్రసాద్ వార్షిక నివేదిక సమర్పించారు. కోశాధికారి శ్రీ టి. మల్లిఖార్జున శర్మ జమాలెక్కలు సమర్పించారు. శ్రీ శాంతిలాల్ మొదలగు వారు ప్రసంగించారు.

తరువాత కార్యోద్యోగుల ఎన్నికలు జరిగాయి.

సాయంత్రం జరిగిన సభలోనే (రిటైల్ శాఖ) కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. మాధవశర్మ స్వాగతం పలికారు. శ్రీ పి. జి. షాన్బాగ్ అధ్యక్షత వహించి సిరిస్ కంపెనీలో రిటైలు వర్తకుల కమిషను తగ్గించమని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఫలితంగా ధరలు అధికం అయాయి. కాని అందుకు మందులు తయారు చేసే కంపెనీలు బాధ్యులు కారన్నారు.

డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావుప్రారంభోత్సవం చేస్తూ ఈనాడు డ్రగ్గిస్టులు జీవన్మరణ సమస్యను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. సంఘ సభ్యులందరు ఐకమత్యంతో క్రమశిక్షణతో ధైర్యంగా ఈ పరిస్థితిని ఎదుర్కోవాలని ఉద్బోధించారు. ఢిల్లీకి ఒక రాయబార వర్గం వెళ్లాలని సూచించారు. ముఖ్యమైన సందులు మార్కెటులో దొరకటంలేదన్నారు. కంపెనీలు పరిశోధన కార్యక్రమాన్ని మానివేశాయన్నారు.

ఈ మహాసభ సందర్భంలో డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలరు శ్రీ గోపాల కృష్ణకు, రాష్ట్ర సంఘ అధ్యక్షులు, కృష్ణా జిల్లా సంఘ స్థాపకులు శ్రీ మాధవశర్మ వందన సమర్పణ చేశారు.

త్వరపడండి

పండుగలకు తగ్గింపు ధర సదుపాయం

ఈ ప్రత్యేక సదుపాయం డిశంబరు 31 వరకు మాత్రమే

"ఆల్విన్" రిఫ్రిజరేటర్స్ & బాటిల్ కూలర్స్

నేడే కొని మీ ఇంటిని ఆనందమయం చేసుకోండి!



"ఆల్విన్స్" రిఫ్రిజిరేటర్స్
ఆల్విన్స్-మినిఫ్రిజ్ 3.5 C. ft
ఆల్విన్స్-స్నోఫ్రిజ్ 5.1 C. ft
ఆల్విన్స్-ఫ్రిన్స్ఫ్రిజ్ 6.2 C. ft
ఆల్విన్స్-క్వీన్ఫ్రిజ్ 7.0 C. ft
ఆల్విన్స్-కింగ్ఫ్రిజ్ 9.0 C. ft
& ఆల్విన్స్ బాటిల్ కూలర్సు 120 బాటిల్స్ కెపాసిటి
రెడీ స్టాకునుండి లభించును.

మీకు దగ్గరలో వున్న మా ఆఫీసులలో ఈ ప్రత్యేక సదుపాయం పొందవచ్చును.

Grams: TRACTORS Phone: 4060, 3498

పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్

(H. O.) ప్రభు నిలయం, లబ్బీపేట, విజయవాడ-2

బ్రాంచీలు: G. N. T. రోడ్, ఏలూరు, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ.

దోచుకున్నవాడు చట్టం దృష్టిలో ద్రోహి అయ్యాడు
దాచుకున్నవాడు లోకం దృష్టిలో ధర్మరాజయ్యాడు.
ఏమిటో న్యాయం? ఏమిటో సంఘం??

రేపే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

విజయా వారి రేపటి కృతి

ద్రోహి

బి. నాగిరెడ్డి సమర్పణలో చక్రపాణి

కథ: డి. కొమరాపురం

కె. వి. రెడ్డి

మాటలు: చక్రపాణి పాటలు: దాశరథి సంగీతం: పెండ్యాల

అలంకార్	....	విజయవాడ
శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్	....	గుంటూరు
మినర్వా టాకీసు	....	విజయనగరం
అలంకార్ టాకీసు	....	విశాఖపట్నం
కుమారీ పిక్చర్ ప్యాలెస్	....	రాజమండ్రి
మినర్వా టాకీసు	...	కాకినాడ
శ్రీ వెంకట్రామా టాకీసు	...	భీమవరం
శ్రీ కేసరి పిక్చర్ ప్యాలెస్	....	ఏలూరు
మినర్వా టాకీసు	...	మచిలీపట్నం
శ్రీ గంగామహాల్	....	గుడివాడ
రత్నా టాకీసు	....	తెనాలి
శ్రీనివాస మహాల్	....	నెల్లూరు
వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్	....	ఒంగోలు
మోహన్ థియేటర్	...	చీరాల
మురళీ టాకీసు	...	శ్రీకాకుళం
శ్రీ పరమేశ్వరి ప్యాలెస్	....	అనకాపల్లి
శ్రీ పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	....	తణుకు
శ్రీ వెంకట్రామా థియేటర్	....	తాడేపల్లిగూడెం
వెంకటేశ	....	హైదరాబాద్
కమల్ టాకీసు	....	హైదరాబాద్
అజంతా టాకీసు	....	సికిందరాబాద్
శ్రీ దుర్గాకళామందిర్	....	వరంగల్
అంబే పిక్చర్ ప్యాలెస్	....	ఖమ్మంమెట్టు
రామరాజ్ టాకీస్	....	తిరుపతి
వెరైటీ టాకీసు	....	కర్నూలు
శ్రీ రఘువీర టాకీసు	....	అనంతపూర్
రమేష్ థియేటర్	....	కడప

నవయుగ

డిసెంబరు నెల ఆఖరవుతోంది

మీ రేడియో/టెలివిజను లైసెన్సును వెంటనే 'రిన్యూ' చేయించుకోండి

* తర్వాత పెద్ద పెద్ద 'క్యూ'ల బాధ ఉండదు.
* జనవరి నెల ఆఖరు వరకు ఆగకండి. ఎందుకంటే ఆ తర్వాత జరానా కట్టవలసి ఉంటుంది.
* రేడియో లైసెన్సును 3 నుండి 5 ఏండ్ల వరకు ఒకేసారి "రిన్యూ" చేయించుకొంటే, మీకు "రిబేటు" లభిస్తుంది.

మీరు వేరే పట్టణానికి బదిలీ అయినట్లతే మీ లైసెన్సును బదిలీ మరియు "రిన్యూ" చేయించుకోవటానికి. మీకు అతి దగ్గరిలోని ప్రధాన లేక ఉపపోస్టు ఆఫీసుకు వెళ్లండి.

భారత తంతి, తపాలా సంస్థ

70/571.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పబ్లిక్ వర్క్స్ శాఖ - ఎట్ టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు సూపరింటెండింగ్ ఇంజనీయరు పి. డబ్ల్యు. డి. అనంతపురం సర్కిల్, అనంతపురంనందు గల ఆఫీసునందు ఆ యా తేదీలలో సాయంత్రము 3 గంటల వరకు సీలుచేసిన టెండర్లు రిజిస్టరు అయిన మూడవ తరగతి మరియు పై తరగతి కంట్రాక్టరునుండి కోరబడుచున్నది.

టెండరు నెం.	టెండరు నెం. తేదీ	పనుల వివరము	పేలు టెండరు అందుకొను ఆఖరు తేదీ	ఎడ్వెన్సు మనీ డిపాజిట్	టెండరు షెడ్యూల్స్ కొనుటకు దరఖాస్తు పంపవలసిన ఆఖరు తేదీ	టెండరు తెరవబడు తేదీ	టెండరు ఫారం ఖరీదు	టెండరు షెడ్యూల్స్ ఖరీదు ఎట్టి పరిస్థితులలోను సేల్స్ టాక్స్ వాపస్ చేయబడదు
1.	5/14ఎస్ 22.11.70	అనంతపురంజిల్లా రాయదుర్గము తాలూకా యస్ హనుమాపురం గ్రామము దగ్గర వాగుకు అడ్డముగా కొత్త చెరువును నిర్మించుట	19.1.71	రూ. 5800 [ఐదు వేల ఎనిమిది వందల రూపాయలు]	11.1.71	12.1.71 నుండి 18.1.71	రూ. 0.90 [తొంభై పైసలు]	[ఇవ్వబడు నయా రూపాయి పైసలు]
2.	5/14ఎస్ 22.11.70	అనంతపురం జిల్లా రాయదుర్గము తాలూకా కాలేకుర్తె గ్రామమువద్ద కొత్త చెరువు నిర్మించుట.	19.1.71	రూ. 7400 [ఏడు వేల నాలుగు వందల రూపాయలు]	11.1.71	12.1.71 నుండి 18.1.71	"	"
3.	5/13ఎస్ 22.12.70	కర్నూలు జిల్లా ఆదవాని తాలూకా, నుంకేశ్వరి గ్రామమువద్ద చిప్ప తుంజలము వాగుకు అడ్డముగా ఆనకట్టు నిర్మించుట.	12.1.71	రూ. 3860 [మూడు వేల మూడు వందల రూపాయలు]	4.1.71	5.1.71 నుండి 11.1.71	"	"
4.	5/10ఎస్ 22.12.70	కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకా కానుసూరు గ్రామంవద్ద కుందునదికి అడ్డముగా పై లెవెల్ కాజవే నిర్మించుట.	22.1.71	రూ. 15000 [పదిహేను వేల రూపాయలు]	15.1.71	16.1.71 నుండి 21.1.71	"	"

[1] 1, 2 పనులకు టెండరు షెడ్యూల్స్కైన సొమ్ము రూ. 30/— మ పి. డబ్ల్యు. III అదర్ రిమిటెన్సెస్ ఆఫ్ ది క్రెడిట్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అనంతపురం డివిజను అనంతపురం వారి ఖాతాకు చెల్లించిన చలానాను

[2] 3వ పనికి టెండరు షెడ్యూల్ కైన సొమ్ము రూ. 30/— మ పి. డబ్ల్యు. III అదర్ రిమిటెన్సెస్ ఆఫ్